RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440



తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 92 పేజీలు: 08 మంగళవారం16 సెప్టెంబర్2025




## త్వరలో కాంగ్రెస్ కమిటీల నియామకం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు శుభవార్త. చాలా కాలంగా ఎదురుచూస్తున్న జిల్లా కాంగ్రెస్ కమిటీల నియామకం తుది దశకు చేరుకుంది. మరో రెండు మూడు రోజుల్లో డీసీసీ కమిటీలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జీలు, డీసీసీ అధ్యక్షులతో చర్చలు జరుపుతున్నారు.స్థానిక నాయకుల ఆమోదంతో పాటు ఏఐసీసీ సూచనల మేరకు జిల్లా కమిటీలను కూర్పు చేస్తున్నట్లు సమాచారం. కమిటీల ఎంపికలో ఎలాంటి విభేదాలు రాకుండా, మహేశ్ కుమార్ గౌడ్ మరోసారి నాయకులతో చివరి దశ చర్చలు జరుపుతున్నారు.

## జూబ్లీహిల్స్ నుండి గులాబీ జైత్రయాత్ర

ప్రజా గొంతుక డెస్క్ ప్రజలపై ప్రేమ ఉంటే వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు మంత్రులు పోవాలే కానీ... ఉప ఎన్నికల ప్రచారంలో తిరగొద్దని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణలోని ప్రతీ ఒక్కరు కోరుకుంటున్నారన్న కేటీఆర్... గులాబీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోనే మొదలవ్వాలన్నారు. పీజేఆర్, కేసీఆర్ పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే వారి ఇంటిని కూల్చివేసేందుకు పర్మిషన్ ఇచ్చినట్టే అన్న విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కార్యకర్తలకు సూచించారు.




## తప్పు జరిగితే సర్ ప్రక్రియనే రద్దు చేస్తం



ప్రజా గొంతుక డెస్క్ బీహార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డ్రైవ్?లో కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ ప్రక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది దేశ సర్వోన్నత న్యాయస్థానం. సర్?కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం (సెప్టెంబర్ 15) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది.



## సంక్షేమం బందు, అభివృద్ధి బందు

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ పాలనలో సంక్షేమం బందు, అభివృద్ధి బందు..” అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందు, విద్యార్థులకు నిరుద్యోగ భృతి బందు, జాబ్ క్యాలెండర్ బందు, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు బందు, నిధుల లేక గ్రామాల్లో పారిశుధ్యం బందు.. డీజిల్ పోయించేందుకు కూడా డబ్బులు లేక చెత్త ఎత్తే ట్రాక్టర్లు బందు, రైతులకు రుణ మాఫీ బందు, పంట బోనస్ బందు, వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా బందు.. పంట పండిద్దామంటే చివరకు అన్నదాతకు యూరియా బందు..22 నెలల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం బందు, అభివృద్ధి బందు.. ఎక్కడ చూసినా బందు, బందు, బందు..రేవంత్ రెడ్డి.. నీ చేతగాని, పాలనను చూసి అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారి పోయారు. ప్రజలు మీకు బుద్ధి చెప్పేందుకు సిద్దమయ్యారు. మీ డ్రామాలను బందు పెట్టే రోజులు ఇక దగ్గర్లోనే ఉన్నాయి...అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## అధ్యక్షుడిగా ఎన్నికైన సౌరవ్ గంగూలీ

ప్రజా గొంతుక డెస్క్ బీసీసీఐ మాజీ బాస్ సౌరవ్ గంగూలీ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికయ్యారు. 2015-2019 మధ్యకాలంలో తొలిసారి ఈ పదవిని నిర్వహించిన ఆయనఇప్పుడు రెండోసారి క్యాబ్ బాస్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు.తన అన్న స్నేహాశిష్ గంగూలీ స్థానాన్ని సౌరవ్ భర్తీ చేయనున్నారు. గంగూలీ ఎన్నిక ఏకగ్రీవమైంది.



## మేడారం చరిత్రను విశ్వవ్యాప్తం చేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ వెయ్యేండ్ల చరిత్ర గల మేడారం దేవాలయ విశిష్టత మరో వెయ్యేండ్లపాటు వెలుగొందేలా అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆమేరకు మేడారం దేవాలయ కీర్తిని, గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసేలా అభివృద్ధి పనులు చేపడతామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి సీతక్క వెల్లడిరచారు.అభివృద్ధి పనులు పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాల ప్రకారమే జరుగుతాయని, డిజైన్ రూపకల్పన కూడా పూజారులు, స్థానికుల అభిప్రాయం మేరకే రూపొందిస్తామని చెప్పారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం16 సెప్టెంబర్2025

## వరద ఉధృతికి అతలాకుతలం అయిన పంజాబ్ ప్రజలకోసం ముస్లిం మైనార్టీల తరుపున బియ్యం కిరాణా సరుకుల సేకరణ



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:15 వరద ఉధృతికి అతలాకుతలం అయిన పంజాబ్ ప్రజలను ఆదుకోవడం కోసం హాలియ మరియు అనుముల మండల ముస్లిం మైనార్టీల తరుపున బియ్యం కిరాణా సామన్ తదితర నిత్యావసర సరుకులు సేకరించి పంజాబ్ రాష్ట్రానికి పంపిస్తున్న హాలియ ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు

## పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:15నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంనిడమనూరు మండలం,నర్సింహుల గూడెం వాస్తవ్యులు అయినటువంటి పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డిపార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నతదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,పల్ రెడ్డి లక్ష్మారెడ్డి,శశాంక్ రెడ్డి,కోడుమూరు వెంకటరెడ్డి,బుసిరెడ్డి మట్టా రెడ్డి, గజ్జల శివారెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి,షేక్ అబ్దుల్ కరీం,పసుపులేటి నితిన్ మరియు నర్సింహూల గూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## చర్ల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82. సంఘ సభ్యుల అందరి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు తోటపల్లి మాధవరావు.జిల్లా ఉపాధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు హాజరవడం జరిగింది ఈ సందర్భంగా అందరి అభిప్రాయాల మేరకు పాత కమిటీని రద్దు చేస్తూ కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.మండల గౌరవ అధ్యక్షుడుగా సంగెపు భీమరాజు.గౌరవ సలహాదారులుగా తోటపల్లి శ్రీనివాసరావు.మండల అధ్యక్షులుగా తోటపల్లి రమణ.మండల ఉపాధ్యక్షులుగా కొండ్రు హరీష్. ప్రధాన కార్యదర్శిగా సుంకరి రాజేష్. మండల ప్రచార కార్యదర్శిగా గోరంట్ల శ్రీనివాసరావు.అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గంట జగన్ (40) తండ్రి గంట వీరాచారి,కార్పెంటర్)కార్పెంటర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో.కడుపు నొప్పి కారణంగా ఖమ్మం ఆసుపత్రికి తీసుకుని వెళ్లడంతో.సర్జరీ చేయాల్సిందిగా వైద్యులు చెప్పడం జరిగింది.ఈ పరిస్థితుల్లో,ఆర్థిక భరోసా కోసం మీకోసం మేమున్నాం టీం ను ఆశ్రయించడంతో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన 10,000/- రూపాయల అమౌంట్ ను సంస్థ సభ్యులు ఇర్ప అనసూయ టీచర్ చేతుల మీదుగా చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా తలా ఓ చేయి వేసి సహాయమందిస్తే వారు అవలీలగా గట్టెక్కుతారని, ఏ ఆసరా దొరకని వారే ఈ విధమైన సహాయం కోరతారని దీనిని అర్థం చేసుకొని ప్రతి ఒక్కరూ కూడా తమ బాధ్యతగా భావించి ముందుకు వచ్చి మరింతగా ధాతృత్వాన్ని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డి తాతారావు, మట్టపల్లి సంతోష్ యాదవ్,దొడ్డ ప్రభుదాస్, మండలోజు సత్యనారాయణ, దొడ్డి సూరిబాబు,రామ్మోహన్,గాదెరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ 2025 విద్యార్థుల న్యాయం చేయండి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ స్థానికత ఎక్కడో తెలపండి భద్రాద్రి-కొత్తగూడెం నీట్ 2025 అర్హత కలిగిన స్థానికత కోల్పోయిన తెలంగాణ విద్యార్థులు.కొత్తగూడెం జిల్లా కు చెందిన 7 మంది విద్యార్థులు మరియు తల్లిదండ్రులము మీడియా ద్వారా ప్రభుత్వానికి మా ఆవేదనను విన్నపాన్ని సమర్పించుకుంటూ దయచేసి మా పిల్లలకు న్యాయం చేయండి. కొత్తగూడెం జిల్లా తల్లిదండ్రులు మరియు విద్యార్థులమైన మేము ఇక్కడే తెలంగాణ పుట్టి ఇక్కడే తెలంగాణ రాష్ట్రంలో పెరిగాము. గత 40 నుండి 50 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తు, కొంతమంది ప్రభుత్వ ఉద్యోలుగా, కొంతమంది వ్యవసాయ దారులుగా, కొంతమంది ప్రైవేట్ ఉద్యోగాలుగా మరియు కొంత మంది స్వయం ఉపాధిని చేసుకుంటూ , పిల్లలతో పాటు తెలంగాణ ఆదార్ కార్డులు, రేషన్ కార్డులు %౿% ఓటరు కార్డులు కలిగి ఉన్నత చదువుల కోసం ఎంతో కష్టపడి చదివించాము.మా పిల్లలు పుట్టినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ మొదలు 1 వ తరగతి నుంచి10వ తరగతి వరకు ఇక్కడే చదువుకున్నారు , సొంత రాష్ట్రంలో బెస్ట్ కాలేజీలో సీట్ కోసం హైదరాబాద్ లాంటి దూర ప్రాంతం వెళ్ళే స్థోమత లేక దగ్గరలోని పక్క రాష్ట్రంలోని ఏపీలో 2 సంవత్సరాలు ఇంటర్ 2023 - 2024 లోనే పూర్తి చేశారు, కానీ జీవో33 తేదీ19/07/2024 ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అమల పరుచటం వల్ల మా పిల్లల లాంటి నిజమైన తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది జరిగింది.మేము జీవో33 కి ముందే మా ఇంటర్ 2 సంవత్సరాల కోర్సును పూర్తి చేసినందున ఇప్పుడు సరిదిద్ద కోలేము. ఎందులో మా తప్పు ఏమి లేదు.ఈ జీవో.33 మరియు తాజా జీవో.150 కారణంగా మేము టీజీ లేదా ఏపీ లేదా భారతదేశంలోని ఏ రాష్ట్రానికైనా స్థానికులం కాలేక పోతున్నాము, తల్లిదండ్రులు %౿% పిల్లలలో చాలా ఒత్తిడి, మానసికం వేదనకు మరియు విపరీతమైన బాధ కు గురవుతున్నారు.నిజానికి మేము ఏపీ కి సరిహద్దు రాష్ట్రలో ఉన్నందున మరియు అప్పటికి 7%శ్రీ%4 అధ్యక్ష పాలన అమలులో ఉన్నందున మరియు హైదరాబాద్ ఉమ్మడి రాజధానితో విభజనపై రాష్ట్రాల మధ్య 10 సంవత్సరాల బాండ్ ఒప్పందం ఉన్నందున, మా పిల్లల ఆరోగ్య పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకుని, పక్క రాష్ట్రం ఐతే వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఏపీ విజయవాడకు వెళుతూ వారికి నైతిక మద్దతు ఇవ్వడానికి మేము పిల్లలను చేర్పించటం జరిగింది, చివరకు మా ప్రయత్నాలు వారికి ఈ సంవత్సరం మంచి మార్కులు తెచ్చేలా చేశాయి.ఒక మంచి సదుద్దేశం తో కేవలం తెలంగాణ విద్యార్థులకు మాత్రమే 100% సీట్ల పేరుతో తెచ్చిన,దురదృష్టవశాత్తు మా పిల్లల లాంటి నిజమైన అమాయక తెలంగాణ విద్యార్థులను మరిచి వారికి జరుగుతున్న అన్యాయం ని గుర్తించక పోవటం మరీ దురదృష్టకరం.నీట్ కి వయోపరిమితి లేదా ప్రయత్నాల సంఖ్య లేనందున, భవిష్యత్తులో కూడా మా స్వంత రాష్ట్రంలో సీటు పొందడానికి మాకు ఎటువంటి అర్హత ఎంపిక ఉండదు.కాబట్టి దయచేసి మేము తెలంగాణకు చెందిన నిజమైన స్థానికులం కాబట్టి ఈ విషయంలో వాస్తవాన్ని పరిశీలించండి.జీవో33 %౿% జీవో150 ప్రకారం ప్రస్తుతం మా పిల్లలకు ఇక్కడ లేదా భారతదేశంలో మరే ప్రదేశంలోనూ స్థానిక హోదా లేదు.అందువల్ల మా పిల్లల జనన నివాసం మరియు చదువు సర్టిఫికెట్ల ప్రకారం ... దయచేసి వారు ఎక్కడ స్థానికులు అవుతారో మా పిల్లలకు తెలియజేయండి.లేదా దయచేసి ప్రభుత్వం ఈ విషయాన్ని హ్యామేరియన్ ప్రాతిపదికన పరిశీలించి మమ్మల్ని స్థానికులుగా పరిగణించి మా పిల్లలకు నివాస హోదా కల్పించాలని అభ్యర్థిస్తున్నాము.మరియు వీలైనంత త్వరగా వారిని నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి అనుమతించండి.

# గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న టీం డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డిపో పరిధిలో ఉన్న టీం డ్రైవర్లు 84 మంది గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న ఆ డిపో మేనేజర్ గానీ రీజనల్ మేనేజర్ గాని పట్టించుకోని ఆ సమస్యను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు.గత ఎనిమిది రోజులుగా బస్టాండ్ లో విశ్రాంతి రూములో సమ్మె చేస్తున్న టీం దీక్షను సందర్శించి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది.ఈ సంఘీభావానికి అధ్యక్షత గా భద్రాచలం ఏరియా అధ్యక్షుడు వైఎస్ రెడ్డి అధ్యక్ష వహించగా గౌని నాగేశ్వరరావు ముసలి సతీష్ లు మాట్లాడుతూ 84 మంది టీం డ్రైవర్లు వారి సొంతం కోసమో వారి జీతాల కోసం సమ్మె చేయడం లేదని వారు అదనపు శ్రమ గురించి అదనపు ప్రయాణం గురించి డబల్ డ్రైవర్ల గురించి మాత్రమే వారి సమ్మె చేస్తున్నారని చిన్న సమస్యలను పరిష్కరించకుండా వారిని పక్కకు పెట్టడం సరైనది కాదని వారన్నారు.ఇదే ఆర్.ఎం కింద పని చేస్తున్న మిగతా డిపోలలో 613, 671 కిలోమీటర్ల కి మూడు మాస్టర్లు ఇస్తుంటే భద్రాచలం డిపో మాత్రం 628 కిలోమీటర్లు పోతున్న రెండు రోజుల మాస్టర్ ఇస్తున్నారని అలాగే ఖమ్మం నుంచి వైజాగ్ పోయే బస్సుకి డబల్ డ్రైవర్ ఇస్తున్నారు.భద్రాచలం నుంచి వైజాగ్ పోయే డ్రైవర్కి సింగిల్ డ్రైవర్ ని ఇస్తున్నారని ఇది ఎలా కరెక్టో ఆర్టీసీ యాజమాన్యం రీజనల్ మేనేజర్ చెప్పాలని వారు అన్నారు.అదనపు శ్రమ వలన డ్రైవర్లు అనారోగ్యాల పాలై హాస్పిటల్స్ తిరుగాల్సిన పరిస్థితి వస్తుందని వారు అన్నారు.ప్రయాణికులను సురక్షంగా గమ్యాలకు చేర్చే ఆ డ్రైవర్లకు ఆరోగ్యం సురక్షంగా లేకుంటే ఎలా అని ఆయన అన్నారు.సింగిల్ డ్రైవర్స్ తో అదనపు భారంతో పని భారం పెరుగుతుందని మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని రెస్ట్ లేకపోవడం వలన పాడి వీక్ అవుతుందని దీనితో ఎక్కడ ప్రమాదం జరుగుతుందనే భయంతో మేము అనేకసార్లు ఆర్.ఎం.డి.ఎం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని అందులో భాగంగానే ఇప్పటికే ఎనిమిది మంది డ్రైవర్లు అనారోగ్యం పాలయన్నారని మిగతా 78 మందికి ఆ ప్రమాదం రాకూడదని దాంతోటే వారు సమ్మెలోకి దిగారు.టీం డ్రైవర్లు వారు స్పష్టంగా తెలియజేసిన దున్నపోతు మీద వర్షం కురిసిన విధంగా డిఎం,ఆర్ఎంలు వ్యవహరించడం సరైనది కాదని ఈ సమస్యను పరిష్కరించకపోతే ఐ.ఎఫ్.టి యు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గా దశల వారి ఆందోళన చేస్తామని పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా అధ్యక్షుడు వైఎస్ రెడ్డి ఉపాధ్యక్షులు,బర్ల రామకృష్ణ,నాయకులుసత్యనారాయణ,కేశ రవి,దేగల శంకర్,మరియు టీం డ్రైవర్లు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలను కాపాడాలని భాగ్యరథి, రాయల్ కళాశాలలు బంద్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15 ( ప్రజా గొంతుక )ఇంజినీర్స్ డేను తెలంగాణ విద్యా వ్యవస్థలో బ్లాక్ డే గా గుర్తిస్తూ చింతల్ భాగ్యరథి డిగ్రీ కాలేజీ,రాయల్ డిగ్రీ కాలేజీలు బంద్ పాటిస్తున్నాయి. మహానీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించిన అనంతరం ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించాయి.కాలేజీలకు ఎదురవుతున్న ప్రధాన సమస్యలు:1. ?1,200 కోట్లు ఇప్పటికే ఆమోదించబడినా విడుదల కాకపోవడం.2. గత నాలుగు సంవత్సరాల పెండింగ్ బకాయిలు ఇప్పటికీ చెల్లించకపోవడం.3. అధ్యాపకులు, సిబ్బంది వేతనాలు అనేక నెలలుగా బకాయిగా ఉండటంతో, వారి కుటుంబాలు ప్రాథమిక అవసరాలు తీరించలేని దుస్థితి.4. పాఠశాలలు, కళాశాలలు దసరా పండుగ సీజన్‌లో మూసివేయడం వలన విద్యార్థుల విద్యా కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతినడం.5. ఆర్థిక సమస్యల కారణంగా అకాడమిక్ కార్యకలాపాలు ఆగిపోవడం, బోధనా వాతావరణం స్తంభించిపోవడం.6. ప్రస్తుత పరిస్థితులు మానవతా సంక్షోభంగా మారడం %-% విద్యార్థులు, సిబ్బంది, మేనేజ్‌మెంట్ అంతా ఇబ్బందుల్లో పడటం.7. ప్రభుత్వము నుండి స్పష్టమైన చర్యలు లేకపోవడం, కేవలం సమావేశాలు, హామీలతో కాలం గడిపేయడం.




డిమాండ్లు:తక్షణం బడ్జెట్ కేటాయింపులో ఉన్న మొత్తాలను విడుదల చేయాలి.అన్ని పెండింగ్ బకాయిలను 2025 డిసెంబర్ 31లోగా క్లియర్ చేయాలి.కొత్త రీయింబర్స్‌మెంట్ విధానంపై స్పష్టతనిచ్చే జీవో ( ప్రభుత్వ ఉత్తర్వు ) విడుదల చేయాలి.2025%-%26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 2026 మార్చి 31లోగా చెల్లించాలి.ఈ కార్యక్రమంలో మా డైరెక్టర్లు నల్ల జై శంకర్ గౌడ్ , రమేష్ బాబు , అలాగే రెండు కళాశాలల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



### బ్రహ్మం గారి గుడి నిర్మాణానికి లక్ష విరాళం

## అందించిన తాండ్ర వెంకటేశ్వరరావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసగూడెం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం నిర్మాణం చేపడుతున్నారు ఆలయ కమిటీ వారు ఆర్థిక సహాయం కోరుతూ విజ్ఞప్తి మేరకు ఆలయ అభివృద్ధికి స్వర్గీయ తాండ్ర నారాయణరావు కుమారులు ఎన్నారై తాండ్ర వెంకటేశ్వరరావు ఈరోజు లక్ష రూపాయలు విరాలని ట్రస్ట్ కమిటీ సభ్యులు నరాటి





ప్రసాద్,తాండ్ర బుచ్చిబాబు, కొదుమూరి పుల్లారావు చేతుల మీదుగా ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకన్న కి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మం భవిష్యవాణి ద్వారా ఈ ప్రపంచంలో జరగబోతున్నటువంటి అనేక పరిణామాలను వారి జ్ఞాన దిష్టి ద్వారా సమాజానికి తెలియజేశారని స్వార్థం లేని మనిషిగా జీవించి జీవ సమాధి కాబడిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ నిర్మాణం ములకలపల్లి మండలంలో చేపట్టడం అభినందనీయమని తాండ్ర వెంకటేశ్వరరావు తెలియజేసినట్లు ట్రస్ట్ బాధ్యులు నరాటి ప్రసాద్ తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి,కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసర్ల రామారావు.గ్రామస్తులు పేరసాని శ్రీనివాసరావు,సుబ్రహ్మణ్యం,శ్రీనివాస్ చారి,పరిపూర్ణ చారి,పమ్మి వెంకన్న.బండికట్ల ప్రభాకర్ చారి,రాఘవాచారి,వరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.లక్ష విరాళం అందించిన తాండ్ర వెంకటేశ్వరావుకి ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియ చేశారు.

### వైశాఖపూర్ గ్రామం నుంచి రేచింతల

## మధ్య మధ్య వెళ్లే రోడ్డు గురించి

ప్రజా గొంతుక పెబ్బేరు: పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామం నుంచి రేచింతల మధ్య వెళ్లే రోడ్డు శీతల వ్యవస్థలో ఉంది. వాహనాలు ప్రయాణం చేయడానికి అనుకూలంగా లేదు. రోడ్డు మధ్య ఊక చెట్టు వాగు ఉంది, ఆ వాగు



నుండి రోజుకు 400 ట్రాక్టర్లు ఇసుక వనపర్తికి తరలించడం జరుగుతుంది. వై శాఖాపూర్, రేచింతల ఇ ఇసుక ఒక ట్రాక్టర్ చొప్పున 300 రూ. రెండు గ్రామపంచాయతీ లకు, పడుతున్నాయి. అయినా రోడ్డు వ్యవస్థను, బాగు చేయడం లేదు. అధికారులన్నా స్పందించి, ఇట్టి రహదారిని త్వరగా పునర్వదించాలని ప్రజలు కోరుతున్నారు. బిట్టి రోడ్డు టెండర్ శాంక్షన్ అయ్యింది అన్నారు కానీ చేయించలేదు. గౌరవ ఎమ్మెల్యే తూధి మేఘా రెడ్డి చొరవ తీసుకొని రోడ్డు పనులను చేయించాలని ప్రజలు కోరుచున్నారు.

వెంకటాపురం సెప్టెంబర్ (15) ప్రజా గొంతుక రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్ర పరిధిలో, నీలారి పేట గ్రామనికి చెందిన సంగెం సమ్మక్క (83) సంవత్సరాలు. తన ఆరోగ్య సమస్యలు తట్టుకోలేక ఆదివారం రాత్రి వారి ఇంటి ముందు ఉన్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. సోమవారం ఉదయం నుండి కనబడకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు కంగారు పడ్డారు.ఈ క్రమంలో ఇంటి చుట్టుపక్కలా వెతకగా ఇంటి దగ్గరలో ఉన్న పాడుబడిన బాయిలో మృతదేహం కనపడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువుల సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.










## పింఛన్లు పెంచకపోతే రేవంత్ సర్కార్‌పైతాడోపేడోతెలుసుకుంటాం

ఎమ్మార్పీఎస్ వి ఎహె పి ఎస్..... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ వీహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని దిబ్బంధం చేయడం జరిగినది.రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచుకుంటే తాడోపేడో తెలుసుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అధికారం వచ్చిన వెంటనే వృద్ధులు వితంతువులు వికలాంగుల పించను 2000/ రూపాయల పెన్షన్ను 4000లు మరియు 4000 పెన్షన్ /6000 వరకు పెంచుతామని హామీ






ఇచ్చారు కానీ రెండు సంవత్సరాలు అవుతున్న గాని పింఛన్లు పెంచకపోవడం బాధాకరంగా ఉందని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్శపు ఏనుక మాదిగ కనకపుడి శ్రీనివాస్ మాదిగ రాయబారపు దాసు మాదిగ కూరపాటి సురేష్ మాదిగ మేకల రాజా మాదిగ వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ దోర్నాల ఆంజనేయులు మాదిగ మెసుపోగు ఇర్మియ మాదిగ పల్లెపొగు స్వామి తేల్లూరి రాజరత్నం మాదిగ గుమ్మడి రామారావు ఎస్.కె రంజాన్ విహెచ్పిఎస్ నాయకులు ఎండి యూసుఫ్ దోర్నాల సుజాత ఏసుబాబు తదితరులు ఈ కార్యక్రమంలో బిజెపిజిల్లా అధికార ప్రతినిధి రామశెట్టి నాగేశ్వరావు జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కుంచెం కృష్ణారావు జిల్లా కౌన్సిల్ నెంబర్ పాపట్ల రమేష్ టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్ మరసకట్ల స్వర్ణాకర్ బిజెపి జిల్లా నాయకులు పగిడిపల్లి కాశీ రావు సంఘీభావం తెలిపారు.

## ధర్మసాగర్ ప్రజలు ఇంటి పన్నులు

### చెల్లించవలసినది గా పంచాయతీ విజ్ఞప్తి

- ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడగలరు కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామ ప్రజలందరికీ 2025%-%26 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు సమయానికి చెల్లించాలని గ్రామ పంచాయతీ అధికారులు విజ్ఞప్తి చేశారు.గ్రామాభివృద్ధి, రహదారుల సంరక్షణ, వీధి దీపాలు, చెత్త సేకరణ, తాగునీటి సరఫరా వంటి పలు ప్రజా అవసరాల నిమిత్తం పన్నులు వినియోగించ




బడతాయని ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి, గడువు లోపు ఇంటి పన్నులు చెల్లించాలని వారు సూచించారు.ఇంటి పన్నులు చెల్లించని వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించిన అధికారులు, ప్రతి ఒక్కరు వెంటనే పంచాయతీ కార్యాలయంలో పన్నులు చెల్లించి రసీదు పొందాలని విజ్ఞప్తి చేశారు....

## రాష్ట్ర ఎస్సిఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన కర్క నాగరాజు

హైదరాబాద్ సెప్టెంబర్ 15 ( ప్రజా గొంతుక )డాక్టర్.బి.ర్. అంబేద్కర్ తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను మర్యాద పూర్వకంగా కలిసిన గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం (ఎ.ఐ.ఎ.వై.యస్) అధ్యక్షులు కర్క నాగరాజు. తెలంగాణా రాష్ట్రంలో దళితులు ఎదురుకుంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెల్లారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ మెంబెర్ శంకర్, వెంకన్న డాన్ తదితరులు పాల్గొన్నారు.



## సుల్తానాబాద్ ఏబీవీపీ నూతన నగర కార్యవర్గం ఎన్నిక.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు ఏబీవీపీ సుల్తానాబాద్ నగర శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఎఫ్ డి స్టేట్ కో కన్వీనర్ మారం సందీప్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ డి స్టేట్ కో కన్వీనర్ మారం సందీప్ మాట్లాడుతూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 77 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ నూతన సుల్తానాబాద్ నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన నగర కార్యదర్శిగా సంతోష్, నగర ఉపాధ్యక్షులు, అజయ్, కార్తీక్, శ్రీ హరి, రామ్ చరణ్,నగర సంయుక్త కార్యదర్శిలు రవి, విష్ణు, హరీష్, చరణ్ ,నగర హాస్టల్స్ ఇంచార్జ్ విగేష,సోషల్ మీడియా ఇంచార్జ్ అజయ్, నగర కార్యవర్గ సభ్యులు వినయ్, అన్వేష్, నవదీప్,వినయ్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రాము, కన్వీనర్ సిధారత లుగా నియమించారు.అనంతరం నగర కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి జాతీయ భావాలలో పెంపొందించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని తెలియజేశాడు. నగర కార్యదర్శి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ ,నాయకులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.











## పొంగులేటి అభిమాని లక్ష్మారెడ్డి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుతెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి అభిమాని, మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన వేమిరెడ్డి లక్ష్మారెడ్డి అనారోగ్యంతో అకాల మరణం పొందగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశానుసారం వారి మృతదేహానికి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నివాళులర్పించారు. వారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబాన్ని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దయాకర్ రెడ్డి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ప్యాక్స్ చైర్మన్ కటికల సీతారామరెడ్డి యన్నం కోటేశ్వరరావు టీ ఏ సి సభ్యులు అమరవాది సత్యనారాయణ రెడ్డి వేమిరెడ్డి లక్ష్మారెడ్డి కపిలవాయి సత్యనారాయణ రాజు నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.



## ఎం హెచ్ పి ఎస్ అధ్యక్షుడిగా బరిగెల ప్రకాష్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఎమ్ హెచ్ పి ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా బరిగెల ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని ఎం హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా మైస ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ, సమితి బలోపేతం కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల అంబేద్కర్ అభయహస్తం ద్వారా దళితులకు హామీ చేసిన 12 లక్షలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నూతన జిల్లా అధ్యక్షుడు బరిగెల ప్రకాష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లాలో సంఘ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే సమితికి చెడ్డపేరు రాకుండా కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు...





వెంకటాపురం సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వాజేడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న తెల్లం రాజ్యలక్ష్మి జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాద్లో నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ రాష్ట్రస్థాయి చెస్ ఛాంపియన్షిప్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి అర్హత సాధించారు. ములుగు జిల్లా నుంచి ఆదివాసి ఉద్యోగిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల మండల స్థాయి అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆమెను అభినందించారు. జాతీయస్థాయిలో కూడా రాణించి కప్ సాధించాలని ఆకాంక్షించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం16 సెప్టెంబర్2025

# కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకీ తో విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ప్రభుత్వం







విద్య సంస్థల బందుకు పి డి ఎస్ యు సంపూర్ణ మద్దతు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాదు జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం టి డి ఎస్ యు ఆధ్వర్యంలో బకాయి పడిన విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జిల్లాలోని వివిధ డిగ్రీ, పీజీ కళాశాలల ముందు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించినారు .ఈ సందర్భంగా పి డి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్ మాట్లాడుతూ. పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు చీకటిలోకి నెట్టేస్తు ప్రభుత్వ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ధోరణి వివరిస్తుంది.రాష్ట్రంలో సుమారు రూ.8200 వేల కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల కొన్ని కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందిని కాలేజీలు మూత విద్యార్థుల కలలు చిద్రము కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య పాలనే కరుణం అని అన్నారు.కోట్లరూపాయలు భారం విద్యాతాకట్టు పడినరాష్టం చెల్లింపులు రాక చదువు మధ్యలోనే ఆపేయాల్సిన దుస్థితి విద్యార్థులపై పడింది అని రేవంత్ రెడ్డి పై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థి సంఘాలు,కాలేజీ యాజమాన్యాలు, తల్లిదండ్రులు అందరూ కలిసి ఉద్యమం తప్ప మరో మార్గం కనిపించడం లేదు. అని విద్యార్థుల మా చదువు ఆగదు మా భవిష్యత్తు తాకట్టు పడదు" అనే నినాదాలతోవిద్యార్థి సంఘాల పోరాటం చూసి, "ప్రభుత్వం అప్పటికీ స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్‌లు, భారీ ర్యాలీలు, ముట్టడిలతో ఉద్యమం ఆగకుండా కొనసాగుతుంది అన్నారు. ప్రభుత్వం ఇక విద్యార్థులను మోసం చేస్తే పరిస్థితులు ఉద్యమాలు మరింత ఉధృతం అవుతాయని అన్నారు. రేపటినుండి జరిగే బంద్ కు పి డి ఎస్ యు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో %ూణూఖ% పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, జిల్లా నాయకులు కార్తీక్, వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మాస్టర్ జూల శ్రీనివాస్

## ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న ప్రేయర్స్ కి హైదరాబాద్ లో బహుమతులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ హైదరాబాద్ పట్టణం బొమ్మక్ బాలయ్య గార్డెన్ లో ఆదివారం 14 న జరిగిన విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ డు ఇండియా వారు నిర్వహించిన 29వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ వి.ఎస్.కాయ్ కప్ 2025 పోటీల్లో రామకృష్ణాపూర్ కి చెందిన కరాటే ప్లేయర్స్ కటాస్, కుమితే విభాగాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు, తస్విక , అశ్విత్ , డి సహస్ర , యశ్వంత్ ,ప్రహర్షిని ,దీక్షిత, సమ్ వేద్య, వి. సహస్ర, వందన, మనీష్ లు పలు విభాగాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించగా కప్ నీ కైవసం చేసుకున్నారు ,మరియు గ్రీన్ బెల్ట్ కి ప్రమోట్ అయినా అశ్విత్ ని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు, ఇంతటి ఘన విజయాన్ని సాధించినటువంటి కరాటే ప్లేయర్స్ కోచ్ జూల శ్రీనివాస్ నీ నిర్వాహకుడు సీనియర్ గ్రాండ్ మాస్టర్ మల్లికార్జున్ మాస్టర్ ఇతర కోచులు ఘనంగా సత్కరించారు, ఇలా విద్యార్థిని విద్యార్థులను ఠాగూర్ స్టేడియం గ్రౌండ్లో కోచింగ్ ఇవ్వడానికి ఎన్నో ఇతర గేములు ఆడుకోవడానికి ఈ యొక్క మంచి అవకాశాన్ని కలిగించినటువంటి సింగరేణి యజమాన్యానికి కరాటే మాస్టర్ జూల శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు






# జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమావేశం



మేడ్చల్-మల్కాజిగిరి సెప్టెంబర్ 15 ( ప్రజా గొంతుక )ఎస్సీ, ఎస్టీ ఇంటర్ విద్యార్థుల డిజిటల్ కీ ఫర్ స్కాలర్ షిప్ ఆన్ లైన్ లో ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎస్) అప్ డేట్ చేస్తేనే జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ వారి ఫోర్టల్ లోనికి వస్తుందని ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఇంటర్ విద్యార్థుల ఎస్సీ, ఎస్టీ స్కాలర్ షిప్ ల దరఖాస్తులకు గాను డిజిటల్ కీ ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎస్) లో ఆన్లైన్ లో నమోదు పెండెన్సీ పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా జిల్లాలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... మండలలాల వారీగా ప్రతి కాలేజీలో పెండింగ్ పై గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ థీమ్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.వారం రోజులలో పోర్టల్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని కాలేజీలలో ఎక్కువ శాతం పెండింగ్ ఉండడానికి కారణాలు వలన విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడమే నని ప్రిన్సిపల్స్ తెలియజేసారు. ఆన్లైన్ లో ఇన్ అక్టివేట్ నుండి ఆక్టివేట్ చేయడంలో డ్రా బాక్స్ కు పంపడంలో ఎస్ ఎస్ సి మెమో ప్రకారం ఆధార్ లో వివరాలు లేకపోవడం వలన కొంత జాప్యం జరుగుతుందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆన్లైన్ లో సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.అదే విదంగా మీ మీ కాలేజీలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని 80 శాతానికి తగ్గకుండా ఉత్తీర్ణత శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూనియర్ కాలేజీలలో అవసరమైన త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్స్, డ్రైనేజీ, వాటర్ లీకింగ్, విండోస్ వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క కాలేజీ ప్రిన్సిపల్స్ ను వారి వారి కాలేజీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు...

అంతంపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నంత పాఠశాలల్లో, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లాగట్టు మండలం అంతంపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి గురించి అద్భుతంగా మాట్లాడడం జరిగింది వారి ప్రసంగాలలో గొప్పగా మాట్లా డి న విద్యార్థులకుఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యా యులు రంగన్న మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మోక్షగుండం విశ్వేశ్వర య్య ను ఆదర్శంగా తీసుకోవాలని దేశం గర్వించే ఇంజనీర్లలో మోక్ష గుండం విశ్వేశ్వరయ ముందు వరుసలో ఉంటారు 1908లో హైదరాబాదులో మూసి పొంగి 15వేల మంది మరణిస్తే ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ నిర్మించి వరద నివారణకు కృషి చేశారు. అంతేకాకుండా ప్రపంచంలోనే తొలిసారి జలాశయాలకు ఆటోమేటిగ్గా వరద గేట్లు తెరచే విధానాన్ని తీసుకొచ్చారు.ఇప్పటికే ఈ విధానమే అమలులో ఉంది ఆయన సేవలకు భారతరత్నతో సత్కరించి ఆయన జయంతిని ఇంజనీరింగ్ డే గా నిర్వహిస్తున్నారు అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ప్రజలకు చేసిన ఎన్నో సేవలకు గాను నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదును ఇచ్చింది దేశ స్థాయికి ఎదిగిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరశురాం, అశోక్, వాలంటరీ దానయ్య విద్యార్థులు పాల్గొన్నారు.







# ఈ యూరియా కొరత పాపం ఎవరిది ?.








ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ప్రతి సంవత్సరం ఏ రాష్ట్రానికి ఎంత ఎరువులు కావాలో ఆ రాష్ట్ర ప్రభుత్వాలు పంట సాగు వివరాల ఆధారంగా, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తాయి. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం మన దేశంలో ఎంత తయారు అవుతుంది, మిగతా అవసరమయ్యే ఎరువులు వేరే దేశాల నుండి ఎప్పుడు, ఎంత దిగుమతి చేసుకోవాలి అనే ప్రణాళికలు తయారు చెయ్యాలి. సాధారణంగా మన దేశం 40 శాతం యూరియా చైనా, ఒమెన్ మరియు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. మన విశ్వ గురువు మోదీ ప్రభుత్వం ఈ ఎరువులను తెప్పియడంలో విఫలం అయ్యారు. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా పేరుతో ఉదరగొడుతున్న కేంద్ర ప్రభుత్వం దేశీయ స్థాయిలో తయారీని ప్రోత్సహించకపోగా, యూరియా తయారు చేసే కంపెనీలకు సబ్సిడీ డబ్బులు సమయానికి ఇవ్వకపోవడం వల్ల వారు యూరియా ఉత్పత్తి తగ్గించారు. మన రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుంది. ఈ మోడీ ప్రభుత్వం మీద మీద మొక్కుబడిగా రిపేర్ చెయ్యడం వల్ల ఒక నెల నడిస్తే రెండు నెలలు మెయింటేన్స్ వస్తుంది. దీనివల్ల ఈ కర్మాగారం ఉత్పత్తి సామర్థ్యం చాలా తగ్గింది. మన రాష్ట్ర బిజేపీ 6 ఎంపీ లు, ఇద్దరూ కేంద్ర మంత్రులు మన రాష్ట్ర ఎరువుల అవసరాలు ఎంత మన రాష్ట్రంలో తయారీ ఎంత బయట నుండి ఎంత కావాలి అనే కనీస అవగాహన లేదు.ఈ సంగతి ఇట్ల ఉంటే, ఇదే మోడీ ప్రభుత్వం లో కేసీఆర్ గారు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు, కేసీఆర్ గారికి వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన, రైతులు పట్ల ప్రేమ , ఏ పంటలకు, ఎంతెంత ఎరువులు వేయాలి అనే విషయ పరిజ్ఞానం ఉంది కావున, అధికారులతో ముందస్తు సమీక్షలు జరిపి దేశంమొత్తం డిమాండ్ లేని సమయంలో అనగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎరువులను తెచ్చి గ్రామాలలో నిలువ చేశారు. దీనివల్ల రైతులు ఎటువంటి బాధబంది లేకుండా వ్యవసాయం చేశారు, మంచి దిగుబడులు తీశారు రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో ఉంచారు. కానీ ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారులతో ముందస్తు సమీక్షలు నిర్వహించకపోగా, యూరియా తెప్పించుకోవడంలో కనీస అవగాహన లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత జాటిలమయ్యింది, రైతులను రోడ్లమీదకు తెచ్చింది. వచ్చిన యూరియా ను కూడా సరిగ్గా పంచకుండా, ఈ ప్రభుత్వం రైతులను గేదలను తరిమినట్టు తరుముతున్నారు. రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చెయ్యకుండా ఎండకు, వానకు సంపుతున్నారు.ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వరి పంట పొట్ట దశలో ఉంది, మొక్క జొన్న కంకి వేసి దశలో ఉంది, ప్రత్తి పంట పూత మరియు కాయ దశలో ఉన్నాయి. ఈ దశలలో యూరియా సమయానికి తప్పనిసరిగా వేయాలి, ఒకవేళ యూరియా సమయానికి వేయకపోయినా లేదా ఆలస్యంగా వేసిన దిగుబడులు తగ్గుతాయి, ఇప్పటిదాకా పెట్టిన పెట్టుబడులు కూడా రావు. అసలుకే యూరియా దిక్కులేదురా నాయనా అంటే, సందట్ల సడేమియా లాగా ఈ కాంగ్రెస్ నాయకులు వచ్చిన యూరియా ను బ్లాక్ మార్కెట్ చేసి సంచికి 400 నుండి 450 రుపాయలు తీసుకొని, అవసరం లేని మందులను అంటగడుతూ రైతులను రాబందుల్లా దోచుకుంటున్నారు.




# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులు ఇప్పటికే అనేకమంది నేలకొరిగారని మరికొంతమంది ఆర్థికంగా చితికిపోయారని ప్రభుత్వం వెంటనే జార?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే మన రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు. 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని అలాగే 30 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు హెల్త్ కార్డు బస్ పాస్ ట్రైన్ పాస్ మిగతా రాయితీలు కల్పించాలని అన్నారు ఈ సమావేశంలో కో కన్వీనర్ ఎర్ర జాన్సన్. మండల అధ్యక్షులు కొండాపురం శ్రీను వి పెంటయ్య. కే వెంకటయ్య. మల్లికార్జున్ రాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సామాజిక చైతన్యం మానవసేవే లక్ష్యంగా బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ సేవలు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దాతల సహకారంతో సామాజిక చైతన్యం మానవసేవే లక్ష్యంగా మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ సంస్థ ఇకనుంచి బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ గా తమ సేవా కార్యక్రమాలు నిర్వహించబడునని సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్యామల రవి వర్మ, కణితి రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కులం, మతం, ప్రాంతం అనే తారతమ్యాలు లేకుండా మానవీయ కోణంలో ఆలోచించి దుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామం కేంద్రంగా 2016 సంవత్సరంలో స్థాపించబడిన బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ దాతల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరో అభాగ్యులకు ఆసరాగా నిలిచి మండలంలోని ప్రజల మన్ననలు పొందుతుంది. ఈ నేపథ్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష, ఉపాధ్యక్షులు సంస్థ యొక్క పేరులో సవరణ చేసి సంస్థ యొక్క సేవలను మరింత విస్తృతం చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలుపుతూ సంస్థ ఆవిర్భావం గురించి తెలిపారు. గౌరారం గ్రామానికి చెందిన శ్యామల రవివర్మకి చిన్నప్పటి నుంచే మానవత్వాన్ని తట్టి లేపే పుస్తకాలు అంటే చాలా మక్కువ,దానితో పాటు తండ్రి స్వర్గీయులు శ్యామల నంగయ్య తన ప్రక్కన కూర్చోపెట్టి ప్రతి విషయాన్ని మానవీయ కోణంలో చెబుతూ నైతిక విలువలతో కూడిన ఒక చక్కని వాతావరణాన్ని ఇంట్లో కల్పించే వారు.మనిషిగా పుట్టినందుకు మన వంతు బాధ్యతగా చేతనైన సాయం సమాజానికి అందిస్తూ ఉండాలని అప్పుడే పుట్టినందుకు అర్థం సార్థకత లభిస్తుంది అని హితబోధలా చేసే వారు.ఆ సానుకూల ప్రభావంతో దాతృత్వ గుణం,ఆపదలో ఉన్న వారికి సాయం అందించడానికి స్పందించే దృక్పథం రవివర్మలో అలవడ్డాయి. 2016లో వరంగల్ లోని బొల్లికుంటలో గల వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో బి ఫార్మసీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న అనంతరం తన బాల్య స్నేహితులైన కణితి రాజు,మడివి నర్సింహారావు, శ్యామల వీరస్వామితో తన ఆదర్శవంతమైన ఆలోచనలు పంచుకున్నాడు రవివర్మ.అందరికీ ఆయన ఆదర్శవంతమైన ఆలోచనలు నచ్చి మిత్రులందరూ సహాయసహకారాలతో ఆయన వెంట నిలబడ్డారు. అదేవిధంగా గ్రామ పెద్దలు కణితి రాముడు,కె లక్ష్మీపురం గ్రామంలోని పెద్దలు మట్టా సోమయ్య మరియు తదితరుల ప్రోత్సాహంతో పాటుగా పాఠశాల,కళాశాల మిత్రులందరీ సహాయసహకారాలతో దాతలు మానవత్వంతో స్పందించడం వలన మెల్ల మెల్లగా అభాగ్యులకు అండగా నిలిచింది బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్.అనారోగ్యంతో ఆసుపత్రి పాలై మెరుగైన వైద్యం చేయించుకోలేక మెడికల్ బిల్లులు చెల్లించలేక ఇబ్బంది పడే నిరుపేద అభాగ్యులను గుర్తించి కనిష్ట చిరు సాయంగా 2000/-రూ నుండి వారి సమస్య తీవ్రతను బట్టి దాతల సహకారంతో గరిష్ట సాయంగా 5 లక్షల రూపాయల నగదు వరకు సాయాన్ని అందించారు. ఇలా ఇప్పటి వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సాలో గల సాయం కోరిన 150 కి పైగా అర్హులైన అభాగ్యులకు సుమారుగా 25 లక్షల రూపాయలు సాయం అందించి ఆదర్శంగా నిలిచారు ఫౌండేషన్ నిర్వాహకులు. వాట్సాప్ వేదికగా విరాళాల సేకరణ జరుగుతుంది.ప్రతి విరాళాన్ని చిత్తశుద్ధితో, అంతఃకరణ శుద్ధితో,నిజాయితీతో పారదర్శకంగా దాతని గౌరవిస్తూ ధన్యవాదాలతో దాత పేరుని గ్రూపులో తెలియపరచడం జరుగుతుంది.ఇలా గ్రూప్ లో ఉన్న ప్రతి బిఎల్ ఎఫ్ గౌరవ సభ్యులందరూ రూ100/-, రూ 200/-,రూ300/-,రూ500/- ఉన్నంతలో తోచినంత నెల నెలా ఇచ్చే విరాళాలతో మరియు కొందరు దాతల సహకారంతో చిరు సాయాలు చేస్తూ ముందుకు నడుస్తుంది బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్.ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ "బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ (బిఎల్ఎఫ్)" అనే పేరు మొదటి చివరి సవరణను ప్రజలు, సాయం కోరే అభాగ్యులు గమనించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.దాతలు తోచినంత విరాళాలతో సహకరిస్తే ఇంకెంతో మందికి సాయపడగలమని దాతలకు పిలుపునిచ్చారు. లోగో ఎలా ఉంటుంది అంటే ప్రమిద జ్యోతి ప్రజ్వలన. దీని ఉద్దేశ్యం లక్ష్యం: సమాజంలో నైతిక చైతన్యం మరియు మానవ సేవ. కష్టాలు అనే చీకటిలో బాధపడే అభాగ్యులకు సాయం అనే ప్రమిద జ్యోతి ప్రజ్వలన అందించి వారి జీవితాల్లో ఆనందపు వెలుగులు నింపి వారి జీవితాలను అందమైన జీవితాలుగా మార్చే ప్రయత్నం చేయడం మరియు నైతిక విలువలతో కూడిన సమాజం కోసం కృషి చేయడం. బిఎల్ ఎఫ్ ఉపాధ్యక్షుడు కణితి రాజు గురించి: రాజు 2014లో హైదరాబాద్ లోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు.మానవతా విలువలను, సాయం చేసే గుణాన్ని తన తల్లి స్వర్గీయులు శ్రీమతి కాంతమ్మ నుండి నేర్చుకొని సామాజిక సేవలో భాగస్వామ్య మయ్యారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయం కోరే అభాగ్యులు పెరుగుతున్నారు.ఎవరైనా సాయం కోరినప్పుడు వెంటనే పెద్ద మొత్తంలో సాయం చేయాలని మాకు ఉన్నప్పటికీ మా బిఎల్ ఎఫ్ లో తగినంత ఫండ్ లేక సాయం చేయలేక పోతున్నాము.కనుక దాతలు మానవత్వంతో స్పందిస్తే ఎందరో అభాగ్యులకు సకాలంలో సాయం అందించొచ్చు అని ఆయన అభిప్రాయపడి "అభాగ్యులకు అండగా నిలబడదాం మానవత్వాన్ని కాపాడుకుందాం" అని వారి నినాదాన్ని చెప్పడం జరిగింది. అలాగే విరాళాలు ఇస్తూ ప్రోత్సాహించే దాతలకు మిత్రులకు బిఎల్ఎఫ్ గౌరవ సభ్యులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.వారి బిఎల్ఎఫ్ కార్యనిర్వాక సభ్యులు సోందె నర్సింహారావు,సోడి శ్రీనివాస్ (టీచర్), సుందర్ సింగ్,అన్నామనె, జనార్దన్ రెడ్డి(ఏయస్ఐ), కల్లూరి ఆదినారాయణ,పొదుతూరి రవీంద్ర ప్రసాద్,మడివి నర్సింహారావు,శ్యామల వీరాస్వామి,కొర్సా వెంకటేష్,తామ రాజు,కొర్సా నర్సింహారావు, డాక్టర్ తాటి మల్లేష్,సున్నం శేషారావు,వర్సా విష్ణు,కట్బోజు రామకృష్ణ తదితరులు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్కార్యాలయముట్టడి



పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం బోయ లింగస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు వికలాంగులతో పోరాట సమితి చేయూత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ - వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా ఈరోజు తహసిల్దార్ కార్యాలయం వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్ కు అనుకూలంగా ఓట్లు వేయరని హెచ్చరించారు ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇంకా ముఖ్యమంత్రి పండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో స్థానిక అధికారి ని కలసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు బర్రె శంకర్, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఎర్ర వీరయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, ఎమ్మార్పీఎస్ తలసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ కుమార్, విహెచ్పీఎస్ నాయకులు మరియు వృద్ధులు వికలాంగులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# తహసీల్దార్ కార్యాలయం వినతి పత్రం ముట్టడి సతీష్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో.మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది మండల కన్వీనర్ ముప్పారపు రామస్వామి వికలాంగుల, బీడీ కార్మికుల మండల అధ్యక్షతను ఏర్పాటు చేయగా ఈ సమావేశం ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిలదీయడానికి ఈరోజూ మల్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించాలని తెలియ చేశారు అదేవిధంగా మల్యాల మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు విత్తంతులు బీడీ గీత నేత నూతన పెన్షన్ దరులందరూ పెద్ద ఎత్తున ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ గుడిసె రవి, బెజ్జంకి రవి, ముప్పారపు అశోక్, నేరెళ్ల బుజ్జక్క, మునుగురు అజయ్,మరియు వృద్ధులు వితంతుల వికలాంగులు బీడీల కార్మికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అమ్మ పేరుతో మొక్క





ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ పచ్చదనం పెంపుకు పర్యావరణం పరిరక్షకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన అమ్మ పేరుతో మొక్కఅదే పిల్లలు మొక్కను నాటించే కార్యక్రమం పిల్లలు తల్లితండ్రులు ముఖ్యంగా వాళ్ళ అమ్మతో చిన్న పిల్లల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల కొయ్యలగూడెంలో ఆ పాఠశాల ఉపాధ్యాయిని పోరెడ్డి సుజాతా రెడ్డి (జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత) ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సుజాత మేడం సుమారు 70 మంది పిల్లలను వారి అమ్మ పేరు మీద నర్సరీ నుండి మొక్కలు తెప్పించి నాటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య ఉపాధ్యాయులు నాగేష్ సర్, విద్యా వాలంటీర్ లు, తల్లులు విజయలక్ష్మి, సునీత, మమత పాల్గొనడం జరిగింది అలాగే తల్లిదండ్రులు సుజాత మేడం ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈవో ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం తనను చాలా ప్రోత్సహించి తనను బాగా ప్రరేపించింది అని సుజాత మేడం అన్నారు.




# అధికధరలకుయూరియావిక్రయాలు

యూరియా బస్తా వెనుక రూ..30 వసూలు వ్యవసాయ అధికారి సమక్షంలోనే ఈ తతంగం ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 15//ఒక పక్క యూరియా దొరకక రైతులు నానా గోస పడుతుంటే మరో పక్క యూరియా దొరికినా రైతులనుండి అదనంగా బస్తా కు 30 రూపాయలు వసూల్ చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ తతంగం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లోని ఆగ్రో రైతు సేవా కేంద్రం ఫర్టిలైజర్ లో జరిగింది.రైతులు యూరియా కోసం రాత్రి పగలు అనకుండా పడిగాపులు కాస్తు లైన్లో నిలబడి నిరీక్షిస్తుంటే దానిని ఆసరాగా చేసుకొని ,సోమవారం ఆగ్రో రైతు సేవా కేంద్రం లో సాక్షాతూ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు సమక్షంలోనే రైతులనుండి యూరియా బస్తాకు 30 రూపాయల చొప్పున డీలర్ వసూల్ చేస్తున్నారు.ప్రభుత్వం కేటాయించిన ధర రెండు వందల అరువది ఏడు రూపాయల యాభై పైసల కు అమ్మాల్సి ఉండగా రూపాయలు మూడువందల కు అమ్మడం పట్ల రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.అధికారులే డీలర్ లతో కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. అక్కడే ఉన్న వ్యవసాయ అధికారిని , యూరియా బస్తా వెనుక 30రూపాయలు అదనంగా ఎందుకు వసూల్ చేస్తున్నారని విలేకరులు ప్రశ్నించగా సదరు వ్యవసాయ అధికారి హమాలీ పేరిట వసూల్ చేస్తున్నట్లు తెలిపారు.



# ఎన్నికల హామీని నెరవేర్చాలి..

తాసిల్దార్ కు పెన్షన్ దారుల వినతి పత్రం.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్.కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆఫీస్ లో పెన్షన్ దారుల వినతి పత్రం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎన్నికల సమయంలో అనేక హామీలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిందే. అందులో ముఖ్యగా వృద్ధులు,వితంతువులు, వికలాంగులకు,చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 2000 నుండి 4000 లకు,4000 ఇచ్చే పెన్షన్ 6000 గాను,కండరాల బలహీనత కలిగిన వారికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపాధ్యక్షులు దూలకాడి మొగులయ్య,ఎంఎస్పి నాయకులు శివాజీ,సీనియర్ నాయకులు కామునిపల్లి వెంకటయ్య,నాగని బిచ్చయ్య,గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేకుల యాదయ్య, ఎల్లయ్య,మేకుల భీంసేన్,బొవని పుల్లయ్య,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం16 సెప్టెంబర్2025

# తాసిల్దార్ కార్యాలయం ముట్టడించిన ఎమ్మార్పీఎస్ నాయకులు:



సత్తుపల్లి సెప్టెంబర్ 15, ప్రజా గొంతుకు న్యూస్ : సత్తుపల్లి మండలం లో, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఇప్పడించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల వృద్ధులు వితంతువుల ఆసరా పెన్షన్లు పెంచాలని, పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి. పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు వికలాంగులతో పోరాట సమితి చేయూత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం. తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా ఈరోజు తహసిల్దార్ కార్యాలయం వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్ కు అనుకూలంగా ఓట్లు వేయరని హెచ్చరించారు.ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ముఖ్యమంత్రి పండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో,స్థానిక అధికారి ని కలసి పెన్షన్లు పెంచే విధంగా, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వికలాంగులకు, వృద్ధులు వితంతువులు ఆసరా పెన్షన్లు,పెంచాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొల్లమందల ముత్తారావు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్లటి అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ వైస్ ప్రెసిడెంట్ దువ్వూరు రమేష్ మాదిగ, మేకల రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ గొల్లమూడి మారేష్ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు వలపర్ల రవి కుమార్ అయినంపూడి ప్రభాకర్, గద్దల మారేష్, మోహన్ రావు, మహిళా మండలి అధ్యక్షురాలు మండల మీరక్క, సుగుణ, భారతమ్మ, కరుణ, అవ్వమ్మ, దుర్గ, రాఘవమ్మ, సుందరమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్వో ముట్టడిలో పాల్గొన్న నాగరం పెన్షన్ దారులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామం నుండి పెన్షన్ లు పెంచాలి అని ఏమ్మార్పీస్ వివిచ్పిఎస్, చౌటుప్పల్ ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి. చౌటుప్పల్ మండల ఎమ్మార్పిఎస్ ఉపాధ్యక్షుడు చీమకండ్ల, శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో డి నాగారం విఎచ్పిఎస్ అధ్యక్షుడు, గడ్డం,ప్రభాకర్ కుమ్మరి సంగమ్ అధ్యక్షుడు, సిలివేరు గోపాల్, మాజీ వార్డు మెంబెర్ సిలివేరు రమేష్, సిలివేరు యాదయ్య, దోనూరి రాజిరెడ్డి, పనుమాటి లక్ష్మారెడ్డి, సాయిరెడ్డి రాంరెడ్డి, కొత్త బాలరాజ్ గౌడ్, కొండా యాదమ్మ పెద్దులు గౌడ్,కనుగుల జంగేయ్య మంగలి, సెట్టగల సత్తమ్మ సతయ్య, (సకాలి) బొమ్మ కిష్టయ్య, బొమ్మ పెద్ద నర్సింహా,బొమ్మ లక్ష్మీయ్య, బొమ్మ సాయిలు, బొమ్మ లక్ష్మమ్మ నర్సింహా, వడ్డేపల్లి రాములు వడ్డేపల్లి సుక్కమ్మ, కుంటి విజయ తదితరులు చోటుప్పల్ ఎమ్మార్వో కు వికలాంగుల వితంతుల పెంఛన్లు పెంచాలి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## కోల్ కత్త లో పోరాటం చేస్తున్న సింగరేణి

# పింఛన్దారులకి విశ్రాంతీ ఉద్యోగుల సంఘీభావంగా ధర్నా.



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ఐబి అంబేద్కర్ చౌరస్తా లో కలకత్తా లోని కోల్ ఇండియా కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అల్ ఇండియా కోల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నా పోరాటానికి సంఘీభావంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ వెంటనే పెంచాలని , అధికారులకు మాదిరి గానే సిపిఆర్ఎంఎస్ వైద్య సౌకర్యాలకోసం విశ్రాంత ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు పెంచాలని 2017 నుండే విశ్రాంత ఉద్యోగులకు కూడా 20 లక్షల గ్రాడ్యుటీ చెల్లించాలని , కనీస పెన్షన్ 15 వేలుగా నిర్ణయించాలని , సింగరేణి ల మారుపేర్లను సరి చేయాలని, సింగరేణి లో కొత్తగ అండర్ గ్రౌండ్ బొగ్గు బావులను ప్రారంభించాలని , అరుహ్హైన విశ్రాంతఉద్యోగులకు వైట్ రేషన్ కార్డు, ఆసరా పెన్షన్, 250 గజాల స్థలం ఇవ్వాలని, ఏరియా హాస్పిటల్ లల్లో ఉచితంగా వైద్యం అందించి బీపీ షుగర్ గోళీలు అందుబాటులో ఉంచాలని తదితర డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని కోల్ ఇండియా, సింగరేణి , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిలల్లి అని పెద్ద పెట్టున నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాలబండి రాజన్న , అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య , సలహాదారుడు పి పోచయ్య , నాయకులు ఎల్లబోని గంగయ్య , రమేష్ , రాజిరెడ్డి , గోపతి లక్ష్మణ్ , మేకల రామయ్య , పరిష శ్రీనివాస్ , ఎం సత్యనారాయణ రావు , గూడ శ్రీనన్న , దేవులపల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 22 నెలలు గడచిన వికలాంగులకు

## పెన్షన్లు పెంచకుండా దాటవెస్తున్న రేవంత్ సర్కార్.

ఎం.ఆర్.పి.ఎస్ దూల్మిట్ట.మద్దూరు మండలాల అధ్యక్షులు భాస్కర్.రవి మాదిగ డిమాండ్.(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:15:: మద్దూరు.దూల్మిట్ట న్యూస్::తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 22 నెలలు పరిపాలిస్తూ పెన్షన్లు పెంచకుండా దాటవేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని హామీలను నెరవేర్చాలనీ నూతన ఫెన్షన్లు మంజూరు చేసి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఎం.ఆర్.పి.ఎస్ దూల్మిట్ట మండల అధ్యక్షుడు సుందరగిరి భాస్కర్ మరియు మద్దూరు మండల అధ్యక్షుడు గడిపే రవిలు, సోమవారం నాడు, దూల్మిట్ట మరియు మద్దూరు మండల కేంద్రాలలో తహశీల్దారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికల ప్రచారంలో ప్రచారం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వికలాంగులకు 4000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచుతానని, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత, మరియు కల్లుగీత, బీడీ కార్మికులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయల వరకు పెంచుతానని, వివిధ రకాల అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేపించి అమలు పరుస్తామని, హామీలు ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టీ సబ్బండ వర్గాలతో ఓట్లు వేయించుకుని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22 నెలలు రాష్ట్రాన్ని పరిపాలిస్తూ పెన్షన్లు పెంచకుండా దాటవేయడం సరైనది కాదంటు, పూర్తి స్థాయి కండ రక్షినతా కలిగిన వారికి 16,000 రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు పోతారం కనకయ్య పోతరాజు రాజయ్య, బీడీ కార్మికులు తేమిడి శ్రీలత, లంబ రజిని, కొలిపాక లత, వయోవృద్ధుల నాయకులు భామలపల్లి కొమురయ్య, లంబ ఐలయ్య, బావుండ్లపల్లి శంకరయ్య, చేనేత కార్మికులు బాల ముకుందం, బడుగు కృష్ణమూర్తి, కల్లుగీత కార్మికులు నందయ్య గౌడ్, నాచగోని నరసింహులు గౌడ్. గొంగడి నేత కార్మికులు బండారి కనకయ్య. వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఏడిఈ అనురాధ.ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఈనెల 17వ తేదీ విద్యుత్ వినియోగదారుల సదస్సు ఎర్రుపాలెం సబ్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు మార్చటం, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపులోడు క్రమబద్ధీకరించుకొనుట, సర్వీస్ పేరు మార్పు, కేటగిరి మార్పు, సర్వీసు కనెక్షన్ రద్దు, విద్యుత్ వాడకానికన్నా హెచ్చు మొత్తంలో వచ్చిన బిల్లులను సరిచేయుట తదితర విద్యుత్ సంబంధిత సమస్యలను వినియోగదారులు వ్రాత పూర్వకంగా అందించవచ్చునని తెలియజేశారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడును. ఈ కార్యక్రమానికి టీజీ ఎన్పీడీసీఎల్ సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎన్. వి. వేణుగోపాలచారి (87124 81311), మెంబర్ టెక్నికల్ కె. రమేష్ (87124 81314), మెంబర్ ఫైనాన్స్ ఎం. దేవేందర్ (87124 81316), ఇండిపెండెంట్ మెంబర్ ఎం. రామారావు (87124 814 85) లు పాల్గొనేదరని, కావున మధిర మరియు ఎర్రుపాలెం మండలాల విద్యుత్ వినియోగదారులు సకాలంలో ఈ కార్యక్రమానికి వచ్చి తమ యొక్క ఫిర్యాదులను వ్రాత పూర్వకంగా అందించగలరని సబ్ డివిజన్ ఏడీఈ అనురాధ తెలియజేస్తున్నారు.






# వెల్డింగ్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రమేష్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండల పరిధిలోని దాసులపాలెం గ్రామంలో వింజమూరి క్రాంతి కుమార్ ఏర్పాటు చేసిన వెల్డింగ్ షాపు ప్రారంభోత్సవం పాస్టర్ నతానియలు చేతులమీదుగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వసక్తితో ముందుకు రావాలని ఈ సందర్భంగా క్రాంతి కుమారుడు అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాస్టర్ నతానిల్ మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ రఘు క్రాంతి కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యాదులకు ఉచిత వైట్ యూనిఫామ్స్ పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం రోజున ప్రకాశం ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్టు వారి ద్వారా ఒక లక్ష ఇరవై వేల రూపాయలు 1,20,000 విలువైన వైట్ యూనిఫామ్స్ ప్రైమరీ విద్యార్థులకు మరి హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవ్ విచ్చేసి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు మరియు దుస్తులు అందించిన వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎలికట్టే గురువా రావు మరియు చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి రిటైర్డ్ ప్రొఫెసర్ అండ్ ట్రస్ట్ చైర్మన్ పి మోహన్ రావు టంగుటూరి ప్రకాశం పంతులు మనుమడు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి టంగుటూరు శ్రీరామ్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి గట్టు ప్రియాంక సుగుణమ్మ ఉపాధ్యాయులు శివ జ్యోతి దేవని ఉస్మాన్ శ్రీలత అంజయ్య నిర్మల రాణి కవిత శారద విజయలక్ష్మి విజయ విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# మల్దకల్ మండల కేంద్రం నుండి మద్దెల బండ గ్రామం వరకు....

అధ్వానంగా మారిన బిటి రోడ్డు,... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రం నుండి మద్దెల బండ గ్రామం వరకు అధ్వానంగా మారిన బీటీ రోడ్ మరియు ఈ రోడ్డు మీదా పోవాలంటే వాహనదారులకు పెన్ను వస్తున్నాయి ఇబ్బందులు పడుతున్నారు అలాగే రాత్రిపూట యాక్సిడెంట్లు కావడం జరుగుతుంది అన్నారు.మరియు మద్దెలబండ పెంచికలపాడు, ఆరగిద్ద, గ్రామాల మీదుగా గట్టు వరకు పోయే ఈ రోడ్డు వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని ఆయన అన్నారు.ముందస్తు ప్రమాదాలు జరగకుండా సంబంధించిన అధికారులను రోడ్డు వేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు నిమ్మ చెట్ల రోషన్న ఒక ప్రకటనలో కోరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఆర్టీసీ డ్రైవర్ల సమస్యను పరిష్కరించాలి




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం డిపో పరిధిలో ఉన్న టీం డ్రైవర్లు 84 మంది గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నా... డిపో మేనేజర్ గానీ రీజనల్ మేనేజర్ గాని పట్టించుకొని ఆ సమస్యను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. గత ఎనిమిది రోజులుగా బస్టాండ్ లో విశ్రాంతి రూములో సమ్మె చేస్తున్న టీం దీక్షను సందర్శించి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సంఘీభావానికి అధ్యక్షత గా భద్రాచలం ఏరియా అధ్యక్షుడు వైఎస్ రెడ్డి అధ్యక్ష వహించగా గౌని నాగేశ్వరరావు ముసలి సతీష్ లు మాట్లాడుతూ 84 మంది టీం డ్రైవర్లు వారి సొంతం కోసమో వారి జీతాల కోసం సమ్మె చేయడం లేదని వారు అదనపు శ్రమ గురించి అదనపు ప్రయాణం గురించి డబల్ డ్రైవర్ల గురించి మాత్రమే వారి సమ్మె చేస్తున్నారని చిన్న సమస్యలను పరిష్కరించకుండా వారిని పక్కకు పెట్టడం సరైనది కాదని వారన్నారు. ఇదే ఆర్ ఎం కింద పని చేస్తున్న మిగతా డిపోలలో 613, 671 కిలోమీటర్ల కి మూడు మాస్టర్లు ఇస్తుంటే భద్రాచలం డిపో మాత్రం 628 కిలోమీటర్లు పోతున్న రెండు రోజుల మాస్టర్ ఇస్తున్నారని అలాగే ఖమ్మం నుంచి వైజాగ్ పోయే బస్సుకి డబల్ డ్రైవర్ ఇస్తున్నారు.భద్రాచలం నుంచి వైజాగ్ పోయే డ్రైవర్కి సింగిల్ డ్రైవర్ ని ఇస్తున్నారని ఇది ఎలా కరెక్టో ఆర్టీసీ యాజమాన్యం రీజనల్ మేనేజర్ చెప్పాలని వారు అన్నారు. అదనపు శ్రమ వలన డ్రైవర్లు అనారోగ్యాల పాలై హాస్పిటల్స్ తిరుగాల్సిన పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ప్రయాణికులను సురక్షంగా గమ్యాలకు చేర్చే ఆ డ్రైవర్లకు ఆరోగ్యం సురక్షంగా లేకుంటే ఎలా అని ఆయన అన్నారు.సింగిల్ డ్రైవర్స్ తో అదనపు భారంతో పని భారం పెరుగుతుందని మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని రెస్ట్ లేకపోవడం వలన పాడి వీక్ అవుతుందని దీనితో ఎక్కడ ప్రమాదం జరుగుతుందనే భయంతో మేము అనేకసార్లు ఆర్ ఎం, డి ఎం, దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని అందులో భాగంగానే ఇప్పటికే ఎనిమిది మంది డ్రైవర్లు అనారోగ్యం పాలయన్నారని మిగతా 78 మందికి ఆ ప్రమాదం రాకూడదని దాంతోటే వారు సమ్మెలోకి దిగారు.టీం డ్రైవర్లు వారు స్పష్టంగా తెలియజేసిన దున్నపోతు మీద వర్షం కురిసిన విధంగా డిఎం, ఆర్ఎంలు వ్యవహరించడం సరైనది కాదని ఈ సమస్యను పరిష్కరించకపోతే ఐ ఎఫ్ టి యు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గా దశల వారి ఆందోళన చేస్తామని పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా అధ్యక్షుడు వైఎస్ రెడ్డి ఉపాధ్యక్షులు,బర్ల రామకృష్ణ,నాయకులు సత్యనారాయణ,కేశ రవి,దేగల శంకర్, టీం డ్రైవర్లు పాల్గొన్నారు.

# బీసీ రాజకీయ పార్టీ ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానం

బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ బిసి రాజ్యాధికారం కోసం పట్టభద్రులు శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న సెప్టెంబర్ 17 న బుధవారం రోజున హెూటల్ తాజ్ కృష్ణ, బంజారా హిల్స్ లో జరిగే బీసీ నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ వేడుకలకు చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల ప్రజలను, బిసి రాజకీయ పార్టీలోకి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సోదర, సోదరీమణులందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాము. బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ సమాజమా ఒకసారి ఆలోచించండి అవకాశాన్ని అర్థం చేసుకోండి ఈరోజు మన బతుకులు మనమే మార్చుకోవాలి ,బీసీ సంఘాలన్నీ ఏకం కావాలి బీసీ సామ్రాజ్యం వ్యాపించాలి బీసీ రాష్ట్రంగా మార్చుకోవాలి 90 శాతం ఉన్న తెలంగాణ రాష్ట్రం ఈ రోజు ఎవరి చేతుల్లో ఉంది, మన బతుకులు మనమే మార్చుకోవాలి మన బడ్జెట్ను మనమే పంచుకోవాలి మన ఉద్యోగాలు మనమే వేసుకోవాలి ఎవరో వేసుకోవడం ఎక్కడిది మన చదువు మనమే మన పిల్లలకు మంచి చదువులు అందించాలి ఎవరో మనకు చెబితే ఎట్లా, బీసీ సమాజమా ఆలోచించండి ఓటు అనేది ఆయుధంతోని అగ్రకుల నాయకుల అహంకారపూరితమైనటువంటి అధికార రాజ్యాన్ని కూల్చాలంటే ఒక్క తీన్మార్ మల్లన్న తోనే సాధ్యం.కాబట్టి ఆలోచించండి మల్లన్నతో అడుగులో అడుగేయండి మనమంతా ఏకమవుదాం, ఒకసారి మనం బలమేంటో చూపిద్దాం, తెలంగాణ రాష్ట్రం భౌగోళిక మైనటువంటి పరిస్థితులను మనమే మార్చుకుందాం ఉద్యమాల ముద్దుబిడ్డ తెలంగాణ బీసీ ప్రజల బతుకులు మార్చే ఆశాజ్యోతి, 24 గంటలు బీసీల కొరకు ఆలోచిస్తున్న తెలంగాణ త్యాగమూర్తి తీన్మార్ మల్లన్న స్థాపించే బీసీ రాజకీయ పార్టీ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.




# గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న టీం డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డిపో పరిధిలో ఉన్న టీం డ్రైవర్లు 84 మంది గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న ఆ డిపో మేనేజర్ గానీ రీజనల్ మేనేజర్ గాని పట్టించుకోని ఆ సమస్యను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు.గత ఎనిమిది రోజులుగా బస్టాండ్ లో విశ్రాంతి రూములో సమ్మె చేస్తున్న టీం దీక్షను సందర్శించి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది.ఈ సంఘీభావానికి అధ్యక్షత గా భద్రాచలం ఏరియా అధ్యక్షుడు వైఎస్ రెడ్డి అధ్యక్ష వహించగా గౌని నాగేశ్వరరావు ముసలి సతీష్ లు మాట్లాడుతూ 84 మంది టీం డ్రైవర్లు వారి సొంతం కోసమో వారి జీతాల కోసం సమ్మె చేయడం లేదని వారు అదనపు శ్రమ గురించి అదనపు ప్రయాణం గురించి డబల్ డ్రైవర్ల గురించి మాత్రమే వారి సమ్మె చేస్తున్నారని చిన్న సమస్యలను పరిష్కరించకుండా వారిని పక్కకు పెట్టడం సరైనది కాదని వారన్నారు.ఇదే ఆర్.ఎం కింద పని చేస్తున్న మిగతా డిపోలలో 613, 671 కిలోమీటర్ల కి మూడు మాస్టర్లు ఇస్తుంటే భద్రాచలం డిపో మాత్రం 628 కిలోమీటర్లు పోతున్న రెండు రోజుల మాస్టర్ ఇస్తున్నారని అలాగే ఖమ్మం నుంచి వైజాగ్ పోయే బస్సుకి డబల్ డ్రైవర్ ఇస్తున్నారు.భద్రాచలం నుంచి వైజాగ్ పోయే డ్రైవర్కి సింగిల్ డ్రైవర్ ని ఇస్తున్నారని ఇది ఎలా కరెక్టో ఆర్టీసీ యాజమాన్యం రీజనల్ మేనేజర్ చెప్పాలని వారు అన్నారు.అదనపు శ్రమ వలన డ్రైవర్లు అనారోగ్యాల పాలై హాస్పిటల్స్ తిరుగాల్సిన పరిస్థితి వస్తుందని వారు అన్నారు.ప్రయాణికులను సురక్షంగా గమ్యాలకు చేర్చే ఆ డ్రైవర్లకు ఆరోగ్యం సురక్షంగా లేకుంటే ఎలా అని ఆయన అన్నారు.సింగిల్ డ్రైవర్స్ తో అదనపు భారంతో పని భారం పెరుగుతుందని మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని రెస్ట్ లేకపోవడం వలన పాడి వీక్ అవుతుందని దీనితో ఎక్కడ ప్రమాదం జరుగుతుందనే భయంతో మేము అనేకసార్లు ఆర్.ఎం.డి.ఎం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని అందులో భాగంగానే ఇప్పటికే ఎనిమిది మంది డ్రైవర్లు అనారోగ్యం పాలయన్నారని మిగతా 78 మందికి ఆ ప్రమాదం రాకూడదని దాంతోటే వారు సమ్మెలోకి దిగారు.టీం డ్రైవర్లు వారు స్పష్టంగా తెలియజేసిన దున్నపోతు మీద వర్షం కురిసిన విధంగా డిఎం,ఆర్ఎంలు వ్యవహరించడం సరైనది కాదని ఈ సమస్యను పరిష్కరించకపోతే ఐ.ఎఫ్.టి యు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గా దశల వారి ఆందోళన చేస్తామని పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా అధ్యక్షుడు వైఎస్ రెడ్డి ఉపాధ్యక్షులు,బర్ల రామకృష్ణ,నాయకులుసత్యనారాయణ,కేశ రవి,దేగల శంకర్,మరియు టీం డ్రైవర్లు పాల్గొన్నారు.

# మురికి కాలువలో నెలలు నిండని పసికందు మృతదేహం



భీమారం సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: భీమారం మండల కేంద్రంలోని ఎస్టి కాలనీలోని మురికి కాలువలో పసికందు మృతదేహం కలకలం రేపింది. నెలలు నిండని పసికందును మురికి కాలుల పడేయడం మాతృత్వానికి మచ్చ తెచ్చేలా చర్య ఉందని, ప్రజలలో మానవత్వం మంట కలిసి పోతుందని సంఘటన స్థలంలో ఉన్న ప్రజలు వాపోయారు. ఈ చర్య పై పోలీసు వారిని వివరణ అడగగా కేసు నమోదు చేశామని వివరాలు తెలియాల్సి ఉందని చెప్పడం జరిగింది.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లొ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లోఆదరణ సేవ ఫౌండేషన్ లో ఆదరణ వృద్ధుల ఆశ్రమానికి నిత్య అన్నదాత బోనకల్ మండలం రావినూతల గ్రామ వాస్తవ్యులు గణపారపు మురళిపుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మహెూన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిభోజనం అందజేసిన మురళికి ప్రత్యేక ధన్యవాదాలు పుట్టినరోజు శు భాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి



# జర్నలిస్ట్ మారెళ్ల లక్ష్మారెడ్డి ను పరామర్శించిన మద్దూరు మండల జర్నలిస్టులు.

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:15:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, ధర్మారం గ్రామానికి చెందిన మండల డిఎన్ఎస్ ఛానల్ జర్నలిస్ట్ మారెళ్ళ లక్ష్మారెడ్డి తల్లి ఇటీవలే మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న మద్దూరు మండల జర్నలిస్టులు, పాకాల జాకబ్, కొండూరి సతీష్ కుమార్, జగ్గం అనిల్ కుమార్, మానేపల్లి ప్రభాకర్, ఏలూరి బాలకృష్ణ, లు సోమవారం నాడు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# భాజపా సేవాపక్షం కార్యశాల సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలో మండల స్థాయి సేవ పక్షం కార్యాశాల సమావేశం పర్ణశాలలో సోమవారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కండ్రపు త్రినాధ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు పసుమతి సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసుమతి సతీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా ఇంటింటికి ఆరు కిలోల రేషన్ బియ్యం, గ్రామాలలో సిసి రోడ్లు, ఆయుష్మాన్ భారత్, ఎల్ఈడి లైట్లు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కాగితాల త్రినాధ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుందారపు పవన్, మండల సెక్రెటరీ దేగల సురేష్, మండల సెక్రెటరీ పలికిల రుక్మిణి కుమారి, సోషల్ మీడియా నల్లార్పు ఆనంద్, కొప్పుల కృష్ణారెడ్డి, సాయి, బెజ్జంకి శివ, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం16 సెప్టెంబర్2025



## తాసిల్దార్ కార్యాలయం ముట్టడి ఆసరా పెన్షన్ దారుల ఆందోళన

– పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నీ తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆసరా పెన్షన్ దారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.ఆసరా పెన్షన్ పెంచాలి ఇప్పుడే పెంచాలి వృద్ధులకు న్యాయం వితంతువులకు గౌరవం వికలాంగుల హక్కులు దివ్యాంగులకు సహాయం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టాలి గంగారపు శ్రీనివాస్ మాదిగ నేతృత్వంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, గీత నేత కార్మికులు పాల్గొన్నారు.వృద్ధులు, వితంతువుల పెన్షన్ ?2000 నుంచి 4000కి పెంచాలని డిమాండ్.వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6000కి పెంచాలని కోరారు. మంచానికే పరిమితమైన దివ్యాంగులకు15000 పెన్షన్ ఇవ్వాలని కోరారు.తహసీల్దార్‌కు మెమోరాండం అందజేసి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ, ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ, వీ హెచ్ పీ ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు, మండల కార్యదర్శులు గంటె లక్ష్మి, చిలుక రాజు మాదిగ, సహాయ కార్యదర్శి అనిల్ మాదిగ, ఇతర నాయకులు కొట్టె శంకర్ మాదిగ, పుట్ట ప్రణయ్ మాదిగ, కొట్టె భాస్కర్ మాదిగ, బొడ్డు ప్రశాంత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు...

## మంచిర్యాలలో వందే భారత్ హాల్టింగ్ హాజరైన కేంద్ర రాష్ట్ర మంత్రులు బండి సంజయ్ వివేక్ ఎంపీ వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల రైల్వే స్టేషన్లో సోమవారం నాగపూర్%-%సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలను.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. జెండా ఊపి ప్రారంభించారు ఫలించిన పెద్దపల్లి ఎంపీ పోరాటం ఎంపీ గడ్డం వంశీకృష్ణ గత కొద్ది రోజులుగా వందే భారత్ హాల్టింగ్ కోసం కృషి చేశారు. రైల్వే శాఖకు సింగరేణి ద్వారా పదివేల కోట్లకు పైగా ఆదాయం వస్తున్నా, ఇక్కడి ప్రజలు రైల్వే కనెక్టివిటీ కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కృషి ఫలంగా వందే భారత్ హాల్టింగ్ సాధ్యమైంది. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూమా తాత కాకా వెంకటస్వామి, నాన్న వివేక్ వెంకటస్వామి రైళ్ల కోసం చేసిన కృషిని కొనసాగిస్తున్నాను. అదే పట్టుదలతో మంచిర్యాలలో గత కొన్ని నెలలుగా వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ ని ఆపాలని పార్లమెంటులో కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి విన్నవించినాను ఈరోజు మంచిర్యాల పట్టణంలో ట్రైన్ ఆగడం వల్ల జిల్లా ప్రజలకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారుమంచిర్యాల, పెద్దపల్లి రైల్వే సమస్యలపై పోరాటం చేశాను.రైల్వే కనెక్టివిటీ పెరిగితేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.వందే భారత్ హాల్టింగ్ కల్పించినందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారికి ధన్యవాదాలు తెలిపినారు. కార్మిక గానుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూపెద్దపల్లి ఎంపీగా ఉన్నప్పుడు 100 రోజుల్లో సికింద్రాబాద్%-%బెల్లంపల్లి ఇంటర్సిటీ ప్రారంభించాను.రామగుండం, కేతనపల్లిలో రెండు ఓవర్‌బ్రిడ్జిలు మంజూరు చేశాను.శబరిమల భక్తుల కోసం కేరళ ఎక్స్‌ప్రెస్‌కి మంచిర్యాలలో హాల్టింగ్ కల్పించాలని విజ్ఞప్తి. చేస్తున్నానుమంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని కేంద్రాన్ని కోరాను. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బిజెపి నాయకులు రఘునాథ్ రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు





## నడవడానికి చోటే లేదు - బండ్లు పోవడానికి దారేలేదు

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 15/ కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ పరిధిలోని సింగరేణి కాలరీస్ హెడ్ ఆఫీస్ సమీపంలో ప్రతి వారం నిర్వహించబడుతున్న వారాంత సంతలు కార్మికులు, చుట్టుపక్కల గ్రామాలు, కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, సక్రమంగా నిర్వహించబడకపోవడం వల్ల భద్రాచలం-విజయవాడ రహదారిపై తీవ్ర రద్దీ, ప్రయాణికుల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రజలు మున్సిపల్ అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.సింగరేణి కాలరీస్ హెడ్ ఆఫీస్ పరిసరాల్లో కార్మికుల అవసరాల కోసం నిర్వహించబడుతున్న ఈ వారాంత సంతలు, ప్రతి వారం ఆదివారం లేదా రవివారం జరుగుతాయి. ఈ సంతల వల్ల కేవలం కార్మికులు, కాలనీ వాసులు మాత్రమే కాకుండా, ప్రక్కన ఉన్న పల్లెల ప్రజలు తమ రోజువారీ అవసరాలు తీర్చుకోవడానికి హెడ్ ఆఫీస్ సమీపానికి వచ్చి అమ్మకాలు, కొనుగోళ్లు చేస్తూ ఉంటారు. ఈ సౌకర్యం కొత్తగూడెం ప్రజలతో పాటు చుట్టుప్రాంతాల వారికి చాలా ఉపయోగపడుతోందని స్థానికులు చెబుతున్నారు. అయితే, సంత నిర్వహణలో లోపాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.స్థానికుల ప్రకారం, సంతకు వచ్చే అమ్మకాల వ్యాపారులు ఎవరి అనుమతి లేకుండా ఇష్టానుసారం దుకాణాలు తెరిచి వ్యాపారాలు చేస్తున్నారు. దీని వల్ల భద్రాచలం-విజయవాడ రహదారిపై రద్దీ తీవ్రతరం అవుతోంది. ప్రత్యేకించి, పాదాచారులకు అనువుగా ఉన్న ఫుట్ పాత్‌లను వ్యాపారులు ఆక్రమించుకుని అమ్మకాలు చేస్తున్నారు. దీని వల్ల ప్రజలు ప్రధాన రహదారిపైనే నిలబడి కొనుగోళ్లు చేస్తున్నారు. ఫలితంగా, రహదారి మొత్తం వాహనాలు, ప్రజలతో నిండిపోతూ, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. “రోడ్డు మీద వాహనాలు వెళ్లడం నిజంగా నరకంలా కనిపిస్తోంది” అని ఒక స్థానికుడు అన్నారు.మరింత ముఖ్యంగా, ఈ రద్దీ వల్ల రోడ్డు ప్రమాదాల ప్రమాదం పెరిగింది. వాహనాలు అదుపు తప్పినట్లయితే, ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంత సమయంలో రహదారి పక్కలలో ఆక్రమణలు, అనధికార వ్యాపారాలు రద్దీకి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఈ సమస్యలు పరిష్కరించకపోతే, స్థానిక రవాణా, భద్రతకు తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది.ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ సంతలను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. సంతకు రద్దీ రహిత ప్రదేశాలు కేటాయించడం, అనధికార ఆక్రమణలను తొలగించడం, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసుల సహాయం తీసుకోవడం వంటి చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశిస్తున్నారు.ఈ సంతలు కొత్తగూడెం ప్రాంతంలోని ఆర్థిక కార్యకలాపాలకు ముఖ్యమైనవి కాబట్టి, సమస్యలు త్వరగా పరిష్కరించబడితే అందరికీ లాభదాయకమవుతుందని ప్రజల కోరుకుంటున్నారు.



## మానవ అక్రమ రవాణా నిర్మూలనలో అందరి భాగస్వామ్యం అవసరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /నాగర్‌కర్నూల్ :- మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలంతా భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందని ఇన్‌ఛార్జ్ ఏఎమ్ఓ కిరణ్ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ లో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ “మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న నేరపూరిత చర్య. పేద, మధ్యతరగతి అమ్మాయిలు ఎక్కువగా బారిన పడుతున్నారు. సైబర్ ట్రాఫికింగ్ కూడా తీవ్రమైన సవాలుగా మారింది. విద్యార్థులకు మొబైల్ వాడకంతో వచ్చే నష్టాలను తెలియజేయాలి. గ్రామస్థాయి వరకు ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే దీన్ని అరికట్టవచ్చు” అని తెలిపారు.ప్రజ్వల ఎన్జీఓ అసిస్టెంట్ కోఆర్డినేటర్ మిథాలీ రాజ్ మాట్లాడుతూ “మానవ అక్రమ రవాణాను ఆరంభ దశలోనే అడ్డుకుంటే ఆడపిల్లలను రక్షించవచ్చు. ఇప్పటివరకు మా సంస్థ ద్వారా 30,500 మంది అమ్మాయిలు, మహిళలను కాపాడగలిగాం. వీరిలో ఎక్కువ శాతం చిన్నారులే. సైబర్ ట్రాఫికింగ్ వల్ల విద్యార్థులు అప్లికేషన్ల ద్వారా వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు పంచుకోవడం వల్ల ప్రమాదంలో పడుతున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి” అని సూచించారు.శిక్షణలో మానవ అక్రమ రవాణా రకాలు, లైంగిక వ్యాపారం, బాధితులపై ప్రభావాలు, సైబర్ ట్రాఫికింగ్, సంబంధిత చట్టాలు (బి.ఎన్.ఎస్,ఐ.టి.పి.ఎ,పి.ఓ.సి.ఎస్.ఓ, పి.సి.యం.ఎ, జె.జె.యాక్ట్), సహాయక వనరులు (సఖి, భరోసా, చైల్డ్ లైన్) గురించి వివరించారు. అలాగే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 181, 1930 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ కిరణ్, ప్రజ్వల కోఆర్డినేటర్ మిథాలీ రాజ్, టీచర్లు శ్రీలత, చెన్నకేశ్వరి, జిల్లా స్కూల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.






## సైబర్ మోసగాళ్లతో ప్రజలు జాగ్రత్త ..

హత్నూర ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి. ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 15//ప్రతిరోజు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని సైబర్ నేరగాళ్ల తో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు వహించాలని హత్నూర ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి సూచించారు.సైబర్ మోసాల బారిన పడితే తక్షణమే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయండి అంటూ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని మరికొందరికి అవగాహన కల్పించాలన్నారు.ఇటీవల చదువుకున్న వాళ్ళు కూడా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు.కొందరు కొరియర్ల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని లోన్ యాప్, హోని ట్రాప్,లటరీలపేరుతో ఓటిపి మోసాలు జరుగుతున్నాయని తెలిపారు.మరికొందరు వీడియో కాల్ చేసి స్క్రీన్ రికార్డ్ చేసి బ్లాక్ మెయిలింగ్ తదితర నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు . స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉపయోగించుకుంటే జీవితం సాఫీ గా ఉంటుందన్నారు. సోషల్ మీడియా లో ఫేక్ ఫోటోలను చూసి ఆకర్షణలకు లోనై మోసపోకూడదని సూచించారు.ఇతర దేశాలు రాష్ట్రాల నుంచి ఎక్కువగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు.మనబ్యాంకు ఖాతాలు భద్రతగా ఉండడానికి పటిష్టంగా పాస్వర్డ్ లను ఎంచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నంబర్ కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు.లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులు మాత్రమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆనాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, నాడు నైజం రజాకార్ మూకలకు తగీరుదారులకు వ్యతిరేకంగా దోపిడి పీడనలకు వ్యతిరేకంగా సాగిన మహోత్తరమైన వీర తెలంగాణ సాయుధ రైతన్న పోరాటాలలో క్రియాశీలకంగా పని చేసిన కమ్యూనిస్టు కార్యకర్తలు అనేకమంది అమరులయ్యారని అన్నారు అట్లాంటి వారసత్వా స్ఫూర్తితో ఈనాటి కమ్యూనిస్టు కార్యకర్తలు యువతరం పోరాటాలలో ముందుండి పనిచేయాలని నాలుగువేల కమ్యూనిస్ట్ కార్యకర్తలు మరణించిన వారిలో మొట్టమొదటి అమరుడు దొడ్డి కొమరయ్య. చాకలి ఐలమ్మ పుచ్చలపల్లి సుందరయ్య. మల్లు స్వరాజ్యం. లాంటి అనేకమంది అమరవీరుల పోరాటాలు ఫలితమే ఆనాడు 10 లక్షల ఎకరాలు పేద బడుగు బలహీన వర్గాలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు ఈనాడు ఈ చరిత్రను వక్రీకరిస్తూ ఆ ఉద్యమంలో అసలు పాల్గొన్నానని బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లు విమోచన దినోత్సవం అని ఈ విధంగా జరుపుకుంటారని విమర్శించారు అసలు వారసులు కమ్యూనిస్టులేనని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆగిన పోరాటాన్ని చరిత్రను మార్చాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక చేశారు, బి జె పి. ఆర్ ఎస్ ఎస్ నాయకులు కార్యకర్తలు ముస్లిం హిందువులకు మధ్య జరిగిన పోరాటం అని చిత్రీకరిస్తున్న దాన్ని వెనక్కి తీసుకోవాలని చరిత్ర తెలియని వారు మాట్లాడటం సరికాదని గుర్తు చేశారు. దుమ్ముగూడెం మండలంలో భవిష్యత్ పోరాటాలకు సిపిఎం కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని మండలాన్ని గ్రహంలో ఎర్రజెండా రెపరెపలాడే లాగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, మండల నాయకులు సరియం కోటేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, మండల నాయకులు మహమ్మద్ బేగ్, సోయం వీర్రాజు, మడకం మహేంద్రనాథ్,పూనెం శోభరాణి ,మాజీ సర్పంచులు తోడం తిరుపతిరావు, సోయం పార్వతి, కల్లూరి దేవి,అపక రంగయ్య, కోడి వీరస్వామి, కొమరం వీర్రాజు, శీలం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# నర్సాపురం హైస్కూల్లో హిందీ దివస్ ఉత్సవాలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం పాఠశాలలో సోమవారం నాడు హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటిశ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో అన్ని రాష్ట్రాల్ని సమైక్యపరిచేటట్లుగా హిందీ భాష ఎంతో ఉపయోగపడుతుందని, జాతీయ సమైక్యత సాంస్కృతిక సాహిత్య రంగాలలో ప్రజలందరినీ కలిసి ఉండేటట్లు హిందీ భాష ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ జాతీయ సమక్యత ను పెంపొందించే విధంగా వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. అనంతరం హిందీ భాషా ఉపాధ్యాయులు డాక్టర్ ఎన్ మధుసూదన్ రావు, శేషయ్య సార్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



ప్రజా గొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 15) విద్యుత్ షాక్ గుర్రై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన మిన్ పూర్ శేఖర్(30) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.సోమవారం పొలం పనుల్లో భాగంగా పొలం వద్దకు వెళ్లాడు.పొలం పనులు చేస్తుండగా పొలం గట్టుపై ఉన్న కరెంట్ వైర్ తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యాడు.అటుగా వెళ్లిన వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.కుటుంబీకులు అక్కడికి చేరుకొని కొన ఊపిరితో ఉన్న అతన్ని చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని చెప్పారు.మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం





జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లో.మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల వృద్ధుల వితంతువులు బీడీ కార్మికుల పెన్షన్ పెంపు కొరకై తహసీల్దార్ కార్యాలయం లో చెవులమద్ది రమేష్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సమావేశం ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి మోకేనపెల్ళి సతీష్ హాజరకగా రమేష్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిలదీయడానికి ఈరోజూ గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించాలని తెలియ చేశారు అదేవిధంగా గొల్లపల్లి మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు విత్తంతులు బీడీ గీత నేత నూతన పెన్షన్ దరులందరూ పెద్ద ఎత్తున ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బలే తిరుపతి చిర్ర మల్లేష్ మండల అధికార ప్రతినిధి మ్యాక స్వామి మరంపెల్లి మల్లయ్యా మారంపెల్లి అర్జున్ గాజుల మహేందర్ బరిగేల మహేశ్ బరిగేల నరేష్ చిర్ర రాజు వేణు సతీష్ లింగయ్య నర్సయ్య రమేష్ మరియు వృద్ధులు వితంతుల వికలాంగులు బీడీల కార్మికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అక్రమ మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలి,

గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కి వినతిపత్రం ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావుజిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు పాల్గొన్నారు.ప్రకృతి సంపదను ధ్వసం చేస్తూ అక్రమంగా మైనింగ్ చేసే మట్టి మాఫియా



ఆగడాలను అరికట్టి అట్టి వారిపై చర్యలు చేపట్టాలని గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వర రావు జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు నాయకుల తో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఎరుపాలెం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల మట్టి గుట్టలను క్వారీలు గా ఏర్పాటుచేసి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ%శీ%గా తరలిస్తూ లక్షలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతూ దోచుకుంటున్న వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. వందలాది వాహనాల ద్వారా వాహన కెపాసిటీకి మించి అధిక లోడులతో మట్టిని తరలిస్తూ రోడ్లను సర్వనాశనం చేస్తున్నారు. తెలంగాణా లోని వివిధ ప్రాంతాలకు ఆంధ్ర రాష్ట్రానికి పెద్ద ఎత్తున రేయి పగలు అనే తేడా లేకుండా గ్రావెల్ ను అధిక స్పీడుతో తరలిస్తూ ప్రజల ప్రాణాలకు భయభ్రాంతులు కల్పిస్తున్నారని స్థానిక ప్రజలకు దుమ్ము,ధూళి ధ్వని వాయు కాలుష్యాలను వ్యాపింపజేస్తున్నారు. పొలాలలో పండే పంటలకు నష్టం కల్పిస్తూ దిగుబడి తగ్గే విధంగా వాహనాలను రవాణా చేస్తున్నారు. భవిష్యత్తు ప్రకృతి వైపరీత్యాలకు కారకులై ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ తవ్వకాల గురించి పలుమార్లు స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకుపోయినా ఎటువంటి చర్యలు చేపట్టకుండా వారికి సహకరిస్తున్నారు.కావున తమరు స్వయంగా సందర్శించి అక్రమ గ్రావెల్ తోలకాలను అరికట్ట గలరని సంబంధిత శాఖల అధికారులతో తనిఖీ చేయించి చర్యలు చేపట్టగలరు. అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ కు పాల్పడ్డ వారి నుండి నష్ట పరిహారం రికవరీ చేయాలని అక్రమ మైనింగ్ పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.దీని పతులుగనులు భూగర్భ శాఖ పర్యావరణ శాఖ విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ ఆర్డీవో శాఖ ఆర్టీవో శాఖలకు పంపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమలో గొల్లపూడి పెద్దకోటేశ్వరావు నల్లబోతుల హనుమంతరావు నాగులవంచ వెంకట రామయ్య తల్లపురెడ్డి సీతారమిరెడ్డి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంచాలని తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 15 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో వికలాంగుల మరియు వితంతుల వృద్ధాప్య పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడించడం జరిగిందని



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అరకిళ్ల దేవయ్య తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వృద్యాప్య పెంపు హామీ అమలు రాకపోవడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా తాహసిల్దార్ కార్యాలయాలు ముట్టడి జరిగిందని దివ్యాంగుల కోసం ప్రకటించిన సాయం పెంపు అమలు చేయాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించడం వికలాంగులను మోసం చేసినట్లేనని విమర్శించారు ప్రభుత్వం ఇలాగే ఆలస్యం చేస్తూ పోతే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేయబట్టడం జరుగుతుందని ఇకనైనా ప్రభుత్వం వికలాంగులకు నెలకి 4000 నుండి 6000 కు, వృద్ధాప్య పెన్షన్ 2000 నుండి 4000 కు పెన్షన్ పెంచాలని మండల తాసిల్దార్ కల్వల సత్యనారాయణకు వినతి పత్రం అందజేయడం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోలో హామీలను వెంటనే నెరవేర్చి వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఆసరాగా నిలవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షులు మామిడి కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ ,మాదిగ ఎంఎస్పీ మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మారేపల్లి చిరంజీవి మాదిగ, ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి ఎర్ర తిరుపతిరెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి ,జలుగూరి మహేష్, సామల భాస్కర్ ,గన్నారం సుజిత్, ఏం రాజయ్య ,కే రాజయ్య ,బూర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతలు స్వీకరించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్

ఎం కృష్ణమూర్తి ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 15 )సోమవారం రోజు శ్రీ యం. కృష్ణమూర్తి మెదక్ సీసీఎస్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమూర్తి గారికి శుభాకాంక్షలు తెలియజేసారు.జిల్లా ఎస్పీ టాస్క్ ఫోర్స్ బాధ్యతలను కూడా సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఇంచార్జ్‌గా అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అలాగే పేకాట, గాంబ్లింగ్ మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలను కఠినంగా అణచివేయాలని అన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం త్వరలో సంక్షేమ సంఘం భవన విస్తరణ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 15 ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం రామచంద్రపురం యూనిట్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన పెన్షనర్ల సంక్షేమ సంఘం భవనం ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదని సభ్యులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు ఈ నేపథ్యంలో ఇదే భవనంలో గల రామచంద్రాపురం ప్రెస్ క్లబ్ సభ్యులతో చర్చించి మరో అంతస్తు నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ మొత్తాన్ని పెన్షనర్ల సంక్షేమ సంఘానికి కేటాయించడంతోపాటు నూతనంగా 30 లక్షల రూపాయలతో నిర్మించబోయే పై అంతస్తులో ప్రెస్ క్లబ్ కు కార్యాలయం నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఇందుకు సంబంధించి అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు ఎంతో అనుభవం గల ప్రభుత్వ పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు తమ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ అనునిత్యం అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను పెన్షనర్ల ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించింది ఈ సమావేశంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నాగేష్ పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాములు జర్నలిస్టులు దుర్గ వల్లభ్ వాసు సులేమాన్ శ్రీనివాస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది సభాధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా



మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు తక్షణమే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు పింఛన్లు పెంచకపోతే లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి మాదిగ తోళ్ళ వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వడ్లమూడి హనుమంతురావు మాదిగ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగవిహెచ్పిఎస్ పాలేరు ఇంచార్జ్ కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొనడం జరిగింది



# షష్టి పూర్తి కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి /హనుమకొండ సెప్టెంబర్ 15 :వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ సూపరిండెంట్ మచ్చిక ప్రమోద్ గౌడ్ తల్లి, దండ్రులుభాగ్యలక్ష్మి -కొమురయ్య గౌడ్ ల షష్టి పూర్తి కార్యక్రమం హన్మకొండ లోని వారి5 స్వగృహంలో సోమవారం జరిగింది. ఈ సందర్బంగా షష్టి పూర్తి జరుపుకున్న భాగ్యలక్ష్మి -కొమురయ్య గౌడ్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగిందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, , పులి మోహన్ గౌడ్, గగన్ గౌడ్,లగ్గ రాంచందర్ గౌడ్, బుర్ర శ్యామ్ కుమార్ గౌడ్, రాజేందర్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం16 సెప్టెంబర్2025

# ప్రతిపల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిద్దాం



గ్రామగ్రామానికి పక్కాగా పక్కా రహదారుల నిర్మాణం జరుగుతుంది ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 15/ కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి : ప్రజలకు కావాల్సిన వైద్యం, వైద్యం, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి పల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం, కోరుకొండ, లోతువాగు, ప్రశాంతి నగర్, శేషగిరినగర్, తెలగారమవరం పంచాయతీల పరిధిలోని పలుగ్రామాల్లో రూ. 4.29 కోట్ల ఎస్ సి పి, ఎన్ఆర్ఈజిఎస్ పథకాల్లో మంజూరైన నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు, కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన శంకుస్థాపన, ప్రారంభోత్సావాల సభల్లో కూనంనేని మాట్లాడారు. పల్లె రహదారులు, గ్రామాల అనుసంధాన రహదారులు, ప్రధాన రహదారుల నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించి దశలవారీగా నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు. రహదారుల సౌకర్యం మెరుగు పడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని, ప్రతి గ్రామం, పంచాయతి కేంద్రాలలో హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గ్రామపంచాయతి కార్యాలయాలు, కమ్యూనిస్టుయి హాళ్లు, ప్రభుత్వ సేవాకేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని, అభివృద్ధి నిధులు రాబట్టేందుకు ఏ అవకాశం వచ్చినా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం జరుగుతోందన్నారు. శంకుస్థాపనలు జరిగిన పనులు నాణ్యతా ప్రమాణాలతో పదికాలాలపాటు ప్రజలకు ఉపయోగపడేలా నిర్మాణాలు జరగాలని, అందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, పనులను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలుసైతం పనులపై ద్రుష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నునవత్ గోవిందు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, వీరబాబు, హన్మంతరావు, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, కాంగ్రెస్ పూజె%శీ% శ్రీనివాస్, అధికారులు అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, అమ్మ సాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిది రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ఇప్పకాడ శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవి శరన్నవరాత్రులలో జరపబడే కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు దుగ్యాల రవీందర్ రావు అధ్యక్షులు బేతి లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులు నేతుల మహేష్ ,పల్లికొండ రాజ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి యాచమనేని సంతోష్ రావుకోశాధికారి కనికరపు రాజేష్కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే లో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ఎస్పీ అశోక్ కుమార్





జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పెంచాలి



గద్దల సుకుమార్ మాదిగ డిమాండ్ పెన్షన్ దారులతో మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి ప్రజా గొంతుక ప్రతినిధి /ఆత్మకూర్ సెప్టెంబర్ 15 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో రాష్ట్రంలో ఉన్న వికలాంగుల యొక్క పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో మండల తహసిల్దార్ ముట్టడి కార్యక్రమంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి,చేయూత పింఛన్దారుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం తహసిల్దార్ కార్యాలయం ముట్టడించారు,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ ఈ దేశంలో మానవత్వం లేని ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు రూ,6వేల పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు రూ,4వేల పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. సిఎం గా రేవంత్ రెడ్డి గద్దెనెక్కి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను,కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, సీఎం పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా సోమవారం ఆత్మకూర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి వికలాంగులు,చేయూత పెన్షన్ తీసుకునే వందల మందితో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డికి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు లేనిపక్షంలో ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా ఒక్క ఓటు కూడా వేయరని హెచ్చరించారు ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ముఖ్యమంత్రి మొండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు,అనంతరం ఆత్మకూర్ మండల తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి కలిసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్ అర్షం చిరంజీవి,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు అర్షం సుధాకర్ మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ,విహెచ్పిఎస్ నాయకులు సిద్ధోజు రాజమౌళి,ముద్దం లింగమూర్తి యాదవ్, అర్షం సారమ్మా,అర్షం భధ్రమ్మ,కొంగరి సాగరిక,విహెచ్ పిఎస్,సిపిహెచ్ పిఎస్,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# -పొలం బాట పట్టిన కేటీ దొడ్డి మండల విద్యాశాఖ అధికారి...

వెంకటేశ్వరరావు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజా గుంతక): జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావ్ మండల పరిధిలోని, తూర్పు తాండ, వాగుతాండ, గువ్వలదిన్నె పాఠశాల లను సందర్శించి బడికి రాని పిల్లల వివరాలు తీసుకొని పొలాల దగ్గరికి వెళ్లి తల్లిదం డ్రులను మోటివేషన్ చేసి డ్రాప్ ఔట్ ఐన నందిన్నె ఉన్నత పాఠశాల విద్యార్థుల ను తిరిగి పాఠశాల కు పంపియడం జరిగిందిఈ కార్యక్రమం లో సీ ఆర్ పి యుగంధ ర్,ప్రధానోపాధ్యాయులు జ్యోతి, గీతాం జలి, జయశ్రీ చైల్డ్ వెల్ఫర్ డిపార్ట్మెంట్ సురేష్, ప్రకాష్ లు పాల్గొన్నారు.



# పూర్తి పారదర్శకంగా విద్యా వాలంటీర్ల ఎంపిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిత్వరలోఎంపికైనఅభ్యర్థులవివరాలప్రకటన





ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 15 పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో విద్య వాలంటీర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విద్యా వాలంటీర్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక కమిటీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 16 విద్యా వాలంటీర్లు16 ఆయా పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు విద్యా వాలంటరీ పోస్ట్ కోసం ప్రధానంగా ఇంటర్మీడియట్ అర్హతతో పాటు ప్రీ ప్రైమరీ టీచర్ శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు వీటితోపాటు ఒంటరి మహిళ అభ్యర్థులకు అదరపు మార్కులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు ఆయమ్మ పోస్టుల కోసం ఏడవ తరగతి ఉత్తీర్ణతతో కూడిన అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు ఎమ్మెల్యే అధ్యక్షతన ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు తహసిల్దార్లు మున్సిపల్ కమిషనర్లు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తో కూడిన ఎంపిక బృందం ఆధ్వర్యంలో ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు ఎటువంటి సిఫార్సులను అనుమతించకుండా కేవలం మెరిట్ ప్రతిపాదికన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు కమిటీ ఆధ్వర్యంలో తయారుచేసిన తుది జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని తెలిపారు అతి త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఆయా మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయంలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో అన్ని మండలాల తహసిల్దార్లు విద్యాశాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు





# ఏకగ్రీవంగా ఇటిక్యాల గ్రామ సేవా సమితి కార్యనిర్వహణ కమిటీ

జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిది రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామ సేవా సమితి అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, ఉపాధ్యక్షులుగా ఓరగంటి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సామల్ల రాజకుమార్, సంయుక్త కార్యదర్శిగా సిరికొండ రాజు, కోశాధికారిగా కొక్కు శ్రీనివాస్,లను ఎన్నుకున్నారు.. గౌరవ సలహాదారులుగా రొట్టె శ్రీనివాస్, పిప్పరి గంగాధర్, చందనగిరి నరేందర్, నేతుల గంగరాజము, శ్రీపాద లక్ష్మీనారాయణ, మెడపట్ల లక్ష్మీరాజం, బిట్ల రాజం, కార్యవర్గ సభ్యులు, గ్రామ నాయకులు సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నిజాం నవాబు, రజాకార్లను తరిమి కొట్టిన ఘనత కమ్యూనిస్టులది



సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం,రజాకార్ల ను తరిమికొట్టిన ఘనత కమ్యూనిస్ట్ పార్టీది అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సోమవారం నేలకొండపల్లి సిపిఐ సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రము లోని అమరజీవి కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడారు.... నిజాం నవాబు, రజాకార్ల ను, జమీందార్లు లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీది అన్నారు. రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి,మగ్దూం మోహినోదన్ పిలుపు తో ప్రజాలంతా నిజాం కు వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర నేటి తరం విద్యార్థులకు తెలియజేసే విధంగా పాఠ్యాంశాలలో చేర్చాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఆనాడు కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య ను పట్టిస్తే 10000 రూపాయల ను బహుమతి గా ఇస్తామని నిజాం ప్రభుత్వం ప్రకటించింది అని గుర్తు చేశారు. రజాకార్ల కు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాయుధ పోరాటం లో తన వంతు పాత్రను పోషించిన గొప్ప నాయకుడు కర్నాటి అని అన్నారు.నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం లో క్రియాశీలక పాత్ర ను పోషించిన ఘనత కర్నాటి కృష్ణయ్య ది అని తెలిపారు. అయన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు,వెంపటి సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియ శ్రీనివాస్ రావు,మండల కౌన్సిల్ సభ్యులు చావ గణపతి రావు, ఆలేటి మహేష్, తమ్మిశెట్టి మమత, కుంచం బిక్షం, బాలిన కృష్ణంరాజు, కాశబోయిన అయోధ్య, అబ్దుల్ సత్తార్, రావెల కృష్ణయ్య, వల్లాల కృష్ణ, వాసంశెట్టి వెంకటేశ్వర్లు, అనంత పుల్లయ్య, బాలెబోయిన వెంకటేశ్వర్లు, చిలువేరు రేణుబాబు, కనకబండి కృష్ణయ్య, చెన్నబోయిన మల్లయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## అనుముల మండల పరిధిలో పనిచేస్తూ ప్రమోషన్

# పొందిన ఎం ఏ హమీద్,పోషం లోకేష్ రెడ్డి లకు ఘన సన్మానం





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:15 పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న లైవ్ స్టాక్ అసిస్టెంట్ నుండి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గా ప్రమోషన్ పొందిన ఎం. ఏ. హమీద్ ను మరియు వెటర్నరీ అసిస్టెంట్ నుండి లైవ్ స్టాక్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన పి. లోకేష్ రెడ్డి ని హాలియా మండల పశు వైద్యాధికారి సి. హెచ్ మహిపాల్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎండి చాంద్ , గోపాలమిత్రలు జానపాటి కోటేష్ పసునూరు అనిల్ కుమార్ చిట్యాల రాంబాబు, వెటర్నరీ మెడికల్ షాప్ యజమానులు తెలకపల్లి శీను కత్తి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు సమావేశం



మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కుట్రపూరిత వ్యవహారాలు చేస్తున్నారు: మిల్ట్రీ శ్రీనివాస్ కావాలనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై కుట్రపూరితమైన రాజకీయాలు చేస్తున్నారు ప్రజా గొంతుక / మల్యాల సెప్టెంబర్ 15మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చెవులమద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ....గంగాధర మండలం కేంద్రానికి చెందిన బండారి శ్రీనివాస్ ఈనెల 12న సోషల్ మీడియాలో అసభ్యకర పదజాలాలు వాడుతూ పోస్ట్ చేసినందుకు చేసిన సందర్భంలో....బండారి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ లోనే పనిచేస్తున్నావు ఇలాంటి అసభ్యకర పోస్టులు ఎందుకు షేర్ చేస్తున్నావని ఫోన్లో మాట్లాడడం జరిగింది.. కానీ ఆయన ఇష్టమొచ్చిన రీతిలో అసభ్య పదజాలంతో పార్టీ వ్యక్తిగత దూషణకు దిగుతూ దుర్భాషలాడడం చేయడం జరిగింది ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం జరిగింది.. మరుసటి రోజు చెవులమద్ది శ్రీనివాస్ (ఆర్మీ) మల్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఎస్సై అతనిని పిలిపించి, నన్ను కూడా పిలిపిచ్చి కౌన్సెలింగ్ చేయడం జరిగింది.. ఈ నేపథ్యంలో అతను నాకు క్షమాపణ చెప్పడంతో ఈ సమస్య అప్పటికే ముగిసింది అనుకునే లోపే....మరుసటి రోజు కల్పన బార్ లో మద్యం సేవిస్తూ, దాంతో పాటు ఎలుకల మందు తాగినట్లు నటించి ఎస్ఐ ని ఎమ్మెల్యే ని బదనం చేసే ప్రయత్నం గా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇతనీ వెనుక మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ప్రోత్సాహంతో జరుగుతుందని ఆరోపించారు.. గత అసెంబ్లీ ఎలక్షన్లు ప్రచారంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రశ్నించినందుకు గాను దృష్టిలో పెట్టుకొని నాపై కోపంతో ఎమ్మెల్యే రవిశంకర్ కుట్ర పూరిత వ్యవహారాలు చేస్తున్నారని శ్రీనివాస్ ఆరోపించారు.. రవి శంకర్ నువ్వు మాదిగ బిడ్డ వే కదా !నిన్ను అలా ఎవరైనా తిడితే నువ్వు సహిస్తావా ?అని అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసే అభివృద్ధి పనులను ఓర్చుకోలేక కుట్రపూరితమైన వ్యవహారాలు చేసుడు సరికాదన్నారు.ఈ కార్యక్రమంలోపార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ , , దళిత నాయకులు మ్యాక లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి ,తాళ్ల హరినాథ్,మల్యాల రమేష్ , నులుగొండ సురేష్, గడి కొప్పుల రమేష్, ముత్యాల నరసింహారెడ్డి, జంగిల్ హనుమంతు , మరాటి గంగారెడ్డి , దూడం రామాంజనేయులు, ముద%శీ% మల్లేశం,బండి రవి తదితరులు పాల్గొన్నారు.



# రాంపూర్ గ్రామంలో సైకిల్‌ల పంపిణీ

ప్రజా గొంతుక / మల్యాల సెప్టెంబర్ 15 మల్యాల మండలంలో రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశా లలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని చేపట్టిన మోడీ కానుక సైకిల్ పంపిణీ కార్యక్రమం రాంపూర్ గ్రామంలో విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గారు. బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. గుగ్గిళ్ళ గంగరాజు%శీ%. బూరుగుపల్లి అనిల్. హరీష్. రఘు. రాజశేఖర్. నక్కా ఆనందం. ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



# తాసిల్దార్ కార్యాలయం ముట్టడి ఆసరా పెన్షన్ దారుల ఆందోళన

– పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు తాసిల్దార్ కార్యాలయం ముట్టడిప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నీ తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆసరా పెన్షన్ దారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.ఆసరా పెన్షన్ పెంచాలి ఇప్పుడే పెంచాలి వృద్ధులకు న్యాయం వితంతువులకు గౌరవం వికలాంగుల హక్కులు దివ్యాంగులకు సహాయం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టాలి గంగారపు శ్రీనివాస్ మాదిగ నేతృత్వంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, గీత నేత కార్మికులు పాల్గొన్నారు.వృద్ధులు, వితంతువుల పెన్షన్ ?2000 నుంచి 4000కి పెంచాలని డిమాండ్.వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6000కి పెంచాలని కోరారు. మంచానికే పరిమితమైన దివ్యాంగులకు15000 పెన్షన్ ఇవ్వాలని కోరారు.తహసీల్దార్‌కు మెమోరాండం అందజేసి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ, ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ, వీ హెచ్ పీ ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు, మండల కార్యదర్శులు గంటె లక్ష్మి, చిలుక రాజు మాదిగ, సహాయ కార్యదర్శి అనిల్ మాదిగ, ఇతర నాయకులు కొట్టె శంకర్ మాదిగ, పుట్ట ప్రణయ్ మాదిగ, కొట్టె భాస్కర్ మాదిగ, బొడ్డు ప్రశాంత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు...



## సూర్యాపేటలో జరిగే పీ ఓ డబ్ల్యు ఉమ్మడి నల్లగొండ

# జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

పిఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:అసమానతలతో ఉన్న ఈ దోపిడి వ్యవస్థ ను రద్దు చేయాలని,సమానత్వ సమాజ నిర్మాణం కోసం పి ఓ డబ్ల్యు పోరాడుతుందని అందులోభాగంగానే మహిళలో చైతన్యం పెంపొందిస్తూ రాజకీయ శిక్షణ తరగతులను సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 18 తేదీన నిర్వహిస్తుందని పీ ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ తెలిపారు. రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సూర్యాపేట చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కంచర్ల నరసమ్మ పాల్గొని మాట్లాడుతూ మహిళలు కుటుంబంతోపాటు పనిచేసే ప్రతి చోట ప్రతి రంగాల్లో అణిచివేత, హింస, లైంగిక వేధింపులు,దాడులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలు, పురుషులకంటే తక్కువనే భావనతో నేటికీ వివక్షత,అణిచివేత కొనసాగిస్తున్నారు దీనిపై మహిళలకు పెద్ద ఎత్తున పోరాడాలని అన్నారు.మహిళలను చైతన్యవంతం చేయడానికి రాజకీయ శిక్షణ తరగతులను సూర్యాపేటలో నిర్వహిస్తున్నామని దీనిలో పీ ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అనసూయ,మంగ,పాల్గొని మాట్లాడుతరని, టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పూలన్ ఈ క్లాసులను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ క్లాసులలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీ ఓ డబ్ల్యు జిల్లా నాయకులు సామ ఉపేంద్ర,దీవెన, సుప్రియ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




# 1997-98 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కూకట్పల్లి సెప్టెంబర్ 15 ( ప్రజా గొంతుక ) కూకట్ పల్లి పరిధిలోని పి ఎన్ ఎం హైస్కూల్ లో ఆదివారం 1997-98 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హెూటల్ వైష్ణవి గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. 27 ఏళ్ల తరువాత విద్యార్థులు అందరూ ఒకే వేదిక పై కలుసుకోవడం తో ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ముందుగా తాము చదివిన పాఠశాలకు వెళ్లి వారి చివరగా కూర్చున్న క్లాస్ రూమ్ లో బెంచీలపై కూర్చొని ఒక్కసారిగా చిన్నతనం లోకి వెళ్లి తమ మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. చిన్నతనం లో చేసిన అల్లరి, చిలిపి పనులు గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఒకరి తరవాత ఒకరు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి వివరించుకొని ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్న పిల్లల్లా సరదాగా కాసేపు గడిపారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ... మనం ఎంత ఎదిగినా ఆనాటి రోజులు ఆ జ్ఞాపకాలు మన నుండి దూరం కావని ఇలాగే అప్పుడప్పుడు కలుసుకొని మంచి చెడులు పంచుకోవాలని మనం చదివిన పాఠశాల కళాశాలల అభివృద్ధిలో కొంత భాగస్వామ్యులు కావాలని ఒకరి ఒకరు సహరుంచుకుని ముందుకు వెల్దామని అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం16 సెప్టెంబర్2025

# బైరాంపల్లిలో నేడు జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి.

సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ పిలుపు.(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:15:: మద్దూరు న్యూస్::పీడిత ప్రజల విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన పోరాట యోధులను స్మరిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, నేడు బైరాంపల్లి గ్రామంలో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని, “జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి” కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఊపిరిలుదిన గ్రామాలు పోరాట కేంద్రాలు ఉన్నాయని, దొరలు, భూస్వాములు, జాగీర్దార్లు చేస్తున్న దోపిడీకి నైజాం సైన్యాల దాడులు ఆగడాలకు వ్యతిరేకంగా మద్దూరు, బైరాంపల్లి, దూల్మిట్ట, చేర్యాల, కొమురవెల్లిలతో పాటు బైరాంపల్లి కేంద్రంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విరోచిత పోరాటం జరిగిందన్నారు. 96 మందిని ఒకే రోజు ఊచకోత కోసి శవాల చుట్టూ మహిళలను వివస్త్రాలను చేసి బతుకమ్మ ఆడించి రజాకార్లు పైశాచిక ఆనందం పొందారంటూ, ఈ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లో పోరాడిన, త్యాగాలు చేసిన చరిత్ర ఉంది వీరుల రక్తంతో తడిసిన ఈ పోరాటాల గడ్డపై కుల, మత, ప్రాంతీయ తత్వానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఎర్రజెండా పోరాడుతుందన్నారు. 1946 నుండి 51 మధ్య కాలంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నైజాం రజాకార్లు, దొరలు, భూస్వాములు, జగిర్దారులకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలో గొప్ప ప్రజా పోరాటంగా లిఖించబడిందన్నారు. ఈ పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దోపిడి పీడనాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయం సాధించారని, కులమతాలకు అతీతంగా భాంచన్ దొర అన్నోడి ఒక చేత ఎర్రజెండా మరోక చేత బందూకు పట్టించి నైజాం సైన్యాలు, భూస్వాముల దోపిడీ పీడనాల నుండి ప్రజలను రక్షించింది కమ్యూనిస్టు పార్టీ అంటూ. ఈ పోరాటంలో సబ్బండ జాతులు, కులాలు, మతాలకు అతీతంగా పోరాడారని, 4500 మంది ప్రాణాలను అర్పించినారని, 10 లక్షల ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంచినారని, 8,500 మంది జైలు శిక్ష అనుభవించారని,



ఎర్రజెండా నాయకత్వంలో సాగిన పోరాటం వెట్టి చాకిరి, జాగిర్దారులు, జమీందారులు, భూస్వాముల దోపిడి, దౌర్జన్యాల నుండి ప్రజలను విముక్తి చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈ పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని బి.జె.పి ఆర్.ఎస్.ఎస్ లు చరిత్రను వక్రీకరించి, కులమతాల మధ్య జరిగిన ఘర్షణగా రజాకర్ ఫైల్స్ లాంటి చిత్రాలను తీసి తప్పుదోవ పట్టిస్తున్నారని, హిందూ,ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి, ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మతోన్మాద శక్తులు చూస్తున్నాయన్నారు, దేశంలో బి.జె.పి మరియు ఆర్.ఎస్.ఎస్ లు మతోన్మాద రాజకీయాలు చేస్తూ కులాలు, మతాల మధ్య విభజనలు తీసుకువచ్చి, దేశ ఐక్యతకు విఘతం కలిగిస్తు, లౌకికత్వానికి ముప్పు కలిగిస్తున్నారన్నారు. దళితులు, మహిళలు, గిరిజనులు, మైనారిటీలు, అణగారిన ప్రజలపై దాడులు చేస్తూ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నాయంటూ, మతాల పేరుతో దాడులు చేస్తున్న ఇలాంటి వారికి బుద్ధి చెప్పే విధంగా నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న భారతీయ కమ్యూనిస్టు పార్టీ దేశ రక్షణ కోసం, లౌకితత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశభక్తియుత పోరాటాలు చేస్తుందన్నారు. భూస్వాముల నుండి ప్రజలను కాపాడిన త్యాగాల గణ చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండాదని, తెలంగాణ ప్రాంతంలో రావి నారాయణరెడ్డి, గట్టుపల్లి మురళీధర్ రావు, మోటం రామయ్య, చిట్యాల చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, లాంటి ఎందరో త్యాగధనులు బైరంపల్లి మరియు కుటిగల్ లలో పోరాడారని, ప్రజల కోసం వారి ప్రాణాలను అర్పించారన్నారు. ఈ నేపథ్యంలో నాటి పోరాట అమరవీరులను గుర్తు చేసుకుంటూ, నేడు ఉదయం 11 గంటలకు బైరంపల్లి గ్రామంలో జరిగే సంస్మరణ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు రేగుబల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు లక్ష్మీ నగరంలోని కె రేకుబల్లి ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి పర్సిక దీవెన ఎంపికయ్యారు. ఈనెల 25 నుండి 28వ తారీకు వరకు నిజామాబాద్ లో నిర్వహించబోయే 35 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయి కబడ్డీ టీం లో తను ఆడనున్నట్లు పాఠశాల హెచ్ఎం సావిత్రి తెలిపారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన పర్సిక దీవెన ను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉపాధ్యాయులు... పర్సిక దీవెనను అభినందించారు.

## మైతాపూర్ దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలంలోని మైతాపూర్ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన ఓటు పద్దతి ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజనాల మధు కుమార్, ఉపాధ్యక్షుడిగా వంగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శివనీతి అమరేందర్,కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి,సహాయ కార్యదర్శిగా దేశవేణి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వివిధ కుల సంఘాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.





## ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల విద్యా ప్రమాణాల అభివృద్ధి అవసరం

డీఈఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /నాగర్‌కర్నూల్ :- విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రాథమిక స్థాయి నుంచే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్‌కుమార్ అన్నారు.సోమవారం ఆయన నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, బోధన విధానాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి విద్యా ప్రమాణాలను పరీక్షించారు.మధ్యాహ్న భోజన నాణ్యతను కూడా పరిశీలించిన డీఈఓ, మెనూ ప్రకారం భోజనం అందించాలనీ, పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులు, సిబ్బందిని ఆదేశించారు.



## ధరూర్ మండల్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో

ఎమ్మార్వో గారికి వినతి పత్రం, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల ఎమ్మార్వో గారికి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రంతో పాటు.. తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల సంక్షేమం అభివృద్ధి కొరకు ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన అంశాలతో పాటు ధరూర్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించడం జరిగింది మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు 4000 నుండి 6000 వరకు వితంతువులు చేనేత కార్మికులు మరియు గీతా కార్మికులు వృద్ధులు బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు 2000 నుండి 4000 వరకు పెంచాలని పద్మశ్రీ గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ గారి ఆదేశం ప్రకారంగా మండలా తహసిల్దార్ ఆఫీస్ ను ముట్టడిం చడం జరిగింద మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కే. అంజనేయులు తిమ్మా రెడ్డి,మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న పాడు ఆంజనేయులు,చింతరేవుల ఆంజనేయులు,చింతరేవుల రాములు,మండల నాయకులు, భీమ్ రెడ్డి,అశోక్, పద్మా రెడ్డి, నరసింహులు,ఆంజనేయులు, లింగన్న,తదితరులు పాల్గొనడం జరిగింది



## బాధితులకు అండగా సీఎం సహాయనిధి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: అనారోగ్యంతో చికిత్స పొందిన వారికి సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం భద్రాచలంలోని తన క్యాంపు కార్యాలయంలో దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని 42 మంది సీఎం సహాయనిది లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 42 కుటుంబాలకు అక్షరాల 12,40,500రూ,,లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన రెండు నెలల్లో చెక్కులు వచ్చినందుకు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం సహాయనిది చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేను సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## కుక్కల బెడద తీరేదెన్నడో?

– రోడ్ల మీద ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు– పూర్తి స్థాయిలో నియంత్రణ చేపట్టని అధికారులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజా గొంతుక):జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వీధి కుక్కల బెడద అధికమైంది. గతంలో కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.. కాని సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో రోడ్లమీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు. గద్వాల మున్సిపాలిటి పరిధిలో సెకండ్ రైల్వే గేట్, నందీశ్వర ఆలయం, వెంకటరమణ కాలనీ సుప్రీత్ మిల్క్ సెంటర్ ప్రాంతంలో కుక్కల బెడద తీవ్రంగా ఉండటంతో కాలనీవాసులు కుక్కల గుంపులను చూసి భయాందోళనకు గురవుతున్నారు. అదే విధంగా భీంనగర్, మోమిన్ మల్లా, నల్లకుంట, రఘువేంద్రకాలనీ తదితర కాలనీలో కుక్కల బెడద అధికంగా ఉంది. గతంలో గద్వాల్ మున్సిపాలిటీల పరిధిలో కుక్కలను బంధించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టడం లాంటివి చేసేవారు. ప్రస్తుతం ఆ తరహ చర్యలు కనిపించడం లేదు. కుక్కలను చంపకుండా వాటి సంతతిని పెరగకుండా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని సైతం ఎక్కడా అమలు చేసిన దాఖాలాలు లేవు. కుక్కల

## ఎన్ని ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారడం లేదు



పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం ప్రజా గొంతుక వర్ధన్నపేట అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు చెల్లించాలనీ వర్ధన్నపేటలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు ఈసందర్భంగా బోల్ల అజయ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని, రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా 8600 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నాయని రాష్ట్రవ్యాప్తంగా వాటిని చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలలో చదివే పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు దూరమవుతుందని మండి పడ్డారు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్ బిక్ష కాదని అది మా విద్యార్థుల హక్కు అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం విద్యావేతిరేక విధానాలను మానుకోవాలని, విద్యార్థులను చిన్న చూపు చూస్తుంది అని సంక్షేమ పథకాలకు డబ్బులు వస్తున్నాయి కానీ విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలను మాత్రం చెల్లించడం లేదు అని, రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తుంది అని మండి పడ్డారు, విద్యార్థుల జీవితాలు ఆతలకుతలం అవుతున్న ముఖ్యమంత్రి చోద్యం చూస్తున్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని కోరారు, లేదంటే రాబోయే రోజులలో ఉద్యమాలు తీవ్రతం చేస్తామని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవిపి వర్ధన్నపేట నగర కార్యదర్శి చిక్కొండ వినయ్ ఏబీవీపీ కార్యకర్తలు మనోజు ప్రశాంత్ కార్తీక్ వెంకటేష్ శ్రీకాంత్ బిట్టు శివ కార్యకర్తలు పాల్గొన్నారు.




## రేవులపల్లి- నందిమల్ల వద్ద వంతెన నిర్మించాలని రాస్తారోకో...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల ధరూర్ మండలం రేవులపల్లి వద్ద జూరాల హైలెవల్ వంతెన పాత జీవో ప్రకారం నిర్మించాలని రేవులపల్లి అఖిలపక్ష కమిటీ డ్యాం మీద సోమవారం రాస్తారోకో చేపట్టింది. ఆత్మకూరు-గద్వాల్ వాహనాల రాకపోకలను బంద్ చేశారు. రోడ్డుపై బైఠాయించి ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. దీంతో వాహనాలు అక్కడికక్కడే నిలిచిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పాత జీవో ప్రకారం వంతెన నిర్మించి పరిసర ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## చాక్ చేరువు బుంగను పూడ్పించిన ఇరిగేషన్ అధికారులు..



ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 15// హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చాక్ చేరువు కట్టకు బుంగ పడడంతో ప్రజాగొంతుక దిన పత్రిక లో ప్రచురించిన కథనానికి స్పందిస్తూ ఇరిగేషన్ అధికారి చక్రవర్తి చాక్ చెరువు ను సోమవారం సందర్శించి బుంగను పూడిపించారు.దింతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారి చక్రవర్తి మాట్లాడుతూ ఇకముందు కూడా చెరువుకు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఆయన వెంట కాసాల గ్రామానికి చెందిన రాం రెడ్డి,గోపాల్ రెడ్డి ఉన్నారు.

## పంతంగి కుమ్మరి సంఘం అధ్యక్షులుగా వట్టిపల్లిజంగయ్యఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో కుమ్మరి సంఘం నూతన కమిటీని సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన అధ్యక్షులుగా వట్టిపల్లి జంగయ్యను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీని మండల కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్, కో-కన్వీనర్ తాడూరి వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు చిలువేరు నరేష్ , బొడ్డుపల్లి రాజుసమక్షంలో ఎన్నిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ గ్రామ కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రధాన కార్యదర్శిగా వట్టిపల్లి భాస్కర్, గౌరవ అధ్యక్షులు రాధారపు ఇస్తారి, కొయగూర సుక్కయ్య, ఉపాధ్యక్షులు రాధారపు భగవంత్, పూసుకురి ధనుంజయ, కార్యదర్శి వట్టిపల్లి శ్రీనివాస్, సలహాదారులు వట్టి పల్లి వెంకటయ్య, రాధారపు లింగస్వామి, కోశాధికారి వట్టిపల్లి మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి సురేష్, సోమయ్య, మహేష్, పూసుకూరి విజయ్ తదితర గ్రామ కుమ్మరి పెద్దలు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీకి నూతన కమిషనర్



ప్రజా గొంతుక వర్ధన్నపేట వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ ఎస్. సమ్మయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు గతంలో కమిషనర్ గా ఉన్న సుధీర్ బాబు బదిలీలో హైదరాబాద్ సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి రావడంతో వెళ్ళిపోయారు. దీంతో వరంగల్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా పని చేస్తున్న సమ్మయ్యను అదనంగా ఈ బాధ్యతలను అప్పగిస్తూ తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ టి. కె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు



## తహశీల్దార్ కి శాలువాతో సన్మానం చేసిన దైవజనులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యేసు క్రీస్తు సహవాస ప్రెసిడెంట్ గా పూజారి సాల్మన్ ఎంపికభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో నూతనంగా యేసు క్రీస్తు సహవాస కమిటీ ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చర్ల మండలంలో ఉన్న దైవజనులు మండల తహశీల్దార్ కలిసి నూతనంగా ఏర్పడిన యేసు క్రీస్తు కమిటీ గురించి వివరించారు.అనంతరం కమిటీ సభ్యులంతా తహశీల్దార్ శ్రీనివాసరావు కి శాలంవాతో సన్మానం చేసారు.ఈ కమిటీ అంతా నెలకు ఒక పర్యాయం మండలంలో ఉన్న ప్రతి ఒక్కరు గురించి ప్రార్థన చేయడానికి, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా శాంతి సమాధానాలతో ఉండాలని వారందరి కొరకు ప్రార్థిస్తామని ప్రెసిడెంట్ పూజారి సాల్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పూజారి సాల్మన్,సెక్రెటరీ తెల్లం సొలోమోను, మను,గౌరవ సలహాదారులు వై లాజరస్ , కే బర్నబాస్,కమిటీలో ఉన్న సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో నిందితునికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు 5000 జరిమాన



జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 15 ) శంకరంపేట్ (ఎ) మండలంలో చోటుచేసుకున్న ఓ హృదయ విదారక సంఘటనలో, కేవలం ఏడేళ్ల చిన్నారిపై దారుణమైన లైంగిక దాడి చేసిన నేరస్తుడు థలారి మోహన్‌కు కోర్టు అత్యంత కఠినమైన శిక్ష విధించింది. ఈ తీర్పు చిన్నారికి న్యాయం చేయడమే కాకుండా, సమాజానికి కూడా ఒక బలమైన సందేశాన్ని అందించింది.ఈ కేసులో పోక్సో ప్రత్యేక ప్రజా అభియోజకులు అడ్వొకేట్ బాలయ్య గారు మరియు భరోసా సెంటర్ లీగల్ అడ్వైజర్ అడ్వొకేట్ స్వేత గారు చివరి వరకు అహర్నిశలు కృషి చేశారు. సాక్షులను మార్గనిర్దేశం చేస్తూ, బాలికకు ధైర్యం చెప్పుతూ న్యాయం సాధించే వరకు పోరాడారు.బాలిక మొదట కోర్టుకు రావడానికి భయపడింది. వాంగ్మూలం ఇవ్వడానికి కూడా తీవ్రమైన ఆందోళనతో తడబడింది. ఆ సమయంలో లేడీ అడ్వొకేట్ స్వేత గారు ఎప్పుడూ ఆమె పక్కనే ఉండి ధైర్యం చెప్పి, ఆత్మవిశ్వాసం నింపారు. ముఖ్యంగా పురుషుల సమక్షంలో వాంగ్మూలం ఇవ్వడం బాలికకు చాలా భయానకంగా అనిపించడంతో, గౌరవనీయ జిల్లా జడ్జి శ్రీమతి. నీలిమ గారు ఆదేశాల మేరకు 'వల్నరబుల్ విట్నెస్ డిపోజిషన్ సెంటర్'లో జిల్లా జడ్జి గారు, లీగల్ అడ్వైజర్ స్వేత గారు, మహిళా డిఫెన్స్ కౌన్సిల్ మాత్రమే ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఈ భద్రతా వాతావరణంలో చిన్నారి తన భయాలను అధిగమించి ధైర్యంగా, నిస్సందేహంగా వాంగ్మూలం ఇచ్చింది.ఈ కేసులో దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు కూడా ఎంతో నిబద్ధతతో, సమగ్రంగా పనిచేసి అన్ని ఆధారాలను సేకరించారు. వారి కృషిని కోర్టు ప్రత్యేకంగా అభినందించింది.అదేవిధంగా, బాధిత చిన్నారి శారీరకంగా మరియు మానసికంగా అనుభవించిన బాధలకు పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. అందుకుగాను రూ.3,00,000/- (మూడు లక్షలు రూపాయలు మాత్రమే) పరిహారం చెల్లించాలనే నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి జిల్లా న్యాయ సేవాధికారుల కార్యదర్శి వెంటనే చర్యలు తీసుకుని పరిహారం బాధిత చిన్నారికి చెల్లించేలా ఆదేశాలు జారీ చేసింది. అలాగే, గుర్తు పెట్టని కేసు వస్తువులను అప్పీల్ సమయం ముగిసిన తర్వాత ధ్వంసం చేయాలని కూడా తీర్పు వెలువరించింది.ఇలాంటి తీర్పులు భవిష్యత్తులో ఇలాంటి దారుణ ఘటనలు మళ్లీ జరగకుండా అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు. చిన్నారి చూపిన ధైర్యం, న్యాయం సాధనలో న్యాయవాదుల కృషి, పోలీసుల అంకితభావం ఇవన్నీ సమాజానికి ఒక ప్రేరణగా నిలిచాయి.శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి గారికి కన్నీటి నివాళి

నివాళులు అర్పించిన చిన్నంబావి మండల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/సెప్టెంబర్ 15:చిన్నంబావి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కన్నీటి నివాళులు ఎంపీడీవో రామస్వామి మరియు కార్యాలయ సిబ్బంది. ఈ సందర్భంగా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఈశ్వర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం ఎంపీడీవో ఆఫీసులోని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సోమిరెడ్డి విధులు నిర్వహిస్తున్నాడు. గత రెండు నెలలుగా జీతాలు లేక మరియు కుటుంబ అర్థిక పరిస్థితులు, బాగు లేక ఈరోజు సోమిరెడ్డి చనిపోవడం ఎంతో బాధాకరమని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వాలు నెల నెల చాలి చాలని జీతాలకు పనిచేస్తున్న చిన్న ఉద్యోగస్తులు దృష్టిలో పెట్టుకొని ప్రతి నెల జీతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కోరుతున్నామని తెలియజేశారు. ప్రతి నెల, నెల సరి వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాము, యధా విధిగా ప్రతి నెల జీతం వచ్చేది అయి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాకపోవచ్చు అని సందర్భంగా అన్నారు. కుటుంబంలో పూట గడవక పూట గడవని పరిస్థితి ఏమి చేయాలో అర్థం కాక ఈ పని తప్ప వేరే పని చేసుకోలేక కుటుంబాన్ని సాకలేకపోతున్నాము అని ఈ సందర్భంగా అన్నారు. సాలిసాలని జీతాలతో, నెలలు నెలలు గడుస్తున్న జీతం రాకపోవడం. వేరే పని చేసుకునే పరిస్థితి లేక దుర్భారమైన జీవితంలో గడుపుతున్నామని అన్నారు. సోమిరెడ్డి ప్రతిరోజు లాగే విధుల్లోకి వెళ్లి 4:30 నిమిషాలకు నలగొండలో జన్మభూమి రైలు కింద పడి సూసైడ్ చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి ఉద్యోగస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో ఆవేదనకు గురయ్యారు. ఈరోజు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి మా మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మీ మీరు మా మధ్య లేకపోయినా మీ కుటుంబానికి మేము అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎంపీడీవో రామస్వామి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఈశ్వర్, నరేష్, కార్యాలయ సిబ్బంది తెలియజేస్తున్నాము అని అన్నారు.




## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహాధర్నా







చిన్నంబావి తహసిల్దార్ కార్యాలయం ముట్టడి ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ మాదాసి/ మాదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కురువ చిన్న మల్లయ్య ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి/సెప్టెంబర్ 15: చిన్నంబావి మండల కేంద్రంలోని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం చిన్నంబావి మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ ఆధ్వర్యంలో చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కమిటీల సభ్యులు, వికలాంగులు, చేయూత పెన్షన్ దార్ల ర్యాలీ మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వెంటనే వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కి, చేయూత పెన్షన్‌ను రూ.4,000కి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాదాసి / మాదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదు. 22 నెలలు గడిచినా పెన్షన్లు పెంచకపోవడం మోసపూరిత వైఖరి అని మండిపడ్డారు. పెన్షన్ దారుల ఆశలతో ఆటలు ఆడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వికలాంగుల పెన్షన్లు మరియు చేయుట పెన్షన్లు పెంచే విధంగా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, గీత కార్మికులు, ఎన్నికల్లో హామీ ఇచ్చిన పెన్షన్ను తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు. కండరాల క్షీణతతో బాధపడుతున్నవారందరికీ కనీసం రూ.15,000 పెన్షన్ ఇవ్వాలి. కానీ ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా పెంచకపోవడం తీవ్ర నిర్లక్ష్యం అని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంపంగి మద్దిలేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ లు పెంచుతామని స్పష్టంగా చెప్పింది. కానీ ప్రభుత్వం వాగ్దానాలను మోసం చేస్తోంది అని ఆయన విమర్శించారు. తదనంతరం చిన్నంబావి మండల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తహసీల్దార్ శ్రీనివాసులు గారికి వినతిపత్రం అందజేశారు. పెన్షన్ దారుల సమస్యను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పెన్షన్లు పెంచాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు తగరం కాన్షిరం మాదిగ, వడ్డేమాన్ రామకృష్ణ మాదిగ, చారకొండ బాబు మాదిగ, కత్తి జాని మాదిగ, సులిగిరి శ్రీనివాసులు మాదిగ, తగరం గోపాల్ మాదిగ, బోరెల్లి జయరాములు మాదిగ, వెల్లటూరు నరసింహ మాదిగ, తగరం చిన్న కురుమయ్య మాదిగ, తగరం గోపి మాదిగ, కత్తి నారాయణ మాదిగ, ప్రవీణ్ కుమార్ మాదిగ, కే. గోపాల్ మాదిగ, ఎల్లపోగుల స్వామి మాదిగ, శ్రీనివాసులు మాదిగ, కేతపాగ స్వాములయ్య, వెంకట చారి, హుస్సేన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, లక్ష్మి పద్మమ్మ, కృష్ణయ్య, పల్లె మద్దిలేటి, కొమ్ములయ్య, బాలకృష్ణ తెలుగు, మద్దిలేటి తెలుగు, కృష్ణయ్య, బాలయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉద్యమం, రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్లను పెంచకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని నేతలు హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం16 సెప్టెంబర్2025



# బిజెపి ఆధ్వర్యంలో సేవాపక్షం కార్యశాల.

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక న్యూస్   గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 17రోజున భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి అక్టోబర్ 2 గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు పదిహేను రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి బిజెపి మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ మాట్లాడుతూ పదకొండున్నర ఏళ్ల నరేంద్ర మోదీ పాలన ఒక స్వర్ణ యుగమని ప్రధానమంత్రితో సహా ఏఒక్క మంత్రిపై అవినీతి ఆరోపణలు లేవని పొరుగు దేశాలు సైతం నరేంద్ర మోదీ లాంటి ఆదర్శ పాలన కావాలని కొనియాడుతున్నారని అన్నారు.ఇలాంటి గొప్ప నాయకుని జన్మదిన వేడుకలు 15 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందులో భాగంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని వివిధ అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు,చెట్లు నాటడం స్వచ్ఛ భారత్ లో భాగంగా మండలంలోని పాఠశాలలు ఆలయాల్లో పరిసరాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17రోజున తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలతో పాటు విశ్వకర్మ జయంతిని కూడా ఘనంగా నిర్వహించాలని  కేంద్ర ప్రభుత్వ పథకాలను మండలంలోని ప్రతి ఇంటింటికీ తీసుకెల్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగురవేసేలా ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని అన్నారు.అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈసమావేశంలో సీనియర్ నాయకులు  సింహాచలం సత్యనారాయణ ఉపాధ్యక్షులు కట్ట క్రాంతి ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్. స్వామి టౌన్ అధ్యక్షులు సంగం కళ్యాణ్ దళిత మోర్చా అధ్యక్షులు జగదీష్ సిద్దుల రాజేశం తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మూకమామిడి ఈఏంఆర్ఎస్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక సెప్టెంబర్ 15 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి:మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించన అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా విధానం విద్యా వసతులు ఉపాధ్యాయుల పనితీరు మధ్యాహ్న భోజనం తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు.ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి నాణ్యమైన విద్య అందించి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.విద్యార్థుల విషయంలో చిన్నపాటి అలసత్వం కూడా





వహించరాదని సిబ్బందిని ఆదేశించారు.పాఠశాలలో ఉన్న చిన్నపాటి లోపాలను వెంటనే సరిచేసేలా సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందుకోసం ఎప్పటికప్పుడు తన పర్యవేక్షణ కొనసాగుతుందని  తెలిపారు.



# దళిత జర్నలిస్ట్ ల ఫోరం 10వ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ.

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:15::  మద్దూరు న్యూస్::చలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో, ఈ నెల 19 శుక్రవారం నాడు, దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభ నిర్వహించబడిన నేపథ్యాన, దళిత జర్నలిస్టుల ఫోరం సదస్సు వాల్ పోస్టర్ సోమవారం నాడు, మద్దూరు మండల కేంద్రంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేశం మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇట్టబోయిన కనకచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల దళిత జర్నలిస్ట్ లు పాకాల జాకబ్, జిడికంటి సుధాకర్, మానెపల్లి ప్రభాకర్, ఏలూరి బాలకృష్ణ, మరియు నాయకులు బండి బాలయ్య, చింతల శ్రీనివాస్, బోయిని నరహరి, బసవరాజు కనకయ్య, నారదాసు మహేందర్, సుంకోజు శ్రీశైలం, బాలమల్లు, మేక శ్రీనివాస్, మేక మల్లయ్య, బోయిని సిద్ధులు, కీర్తి రాజమౌళి, కోడిదల రాజు, నారదాసు నరసింహులు, గండు లోకేష్ పాల్గొన్నారు.

# మా బలం మా కార్యకర్తలే

స్థానిక సమరానికి సై ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపాడు గ్రామ బూత్ అధ్యక్షులు 115,116 వెంకటేష్ గౌడ్,లాలు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించె విదివిధానాల గురించి పుట్టపాడు అనంతసాగర్ ఎంపీటీసీ టీసీ కీ సంబంధించిన ఎన్నికల కార్యశాలను నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచిత బియ్యం పంపిణీ,ప్రతి సంవత్సరం సాగు కొరకు వ్యవసాయానికి ప్రతి రైతు కుటుంబానికి 6000/- ల రూపాయలు,ఉజ్వల గ్యాస్ కింద ఉచిత సిలిండర్లు,స్వచ్ఛ సౌచ్చలయాలు,ఉపాధి హామీ పథకం,డంపింగ్ యార్డులు, వీధిలైట్లు ఎన్నో కార్యక్రమాలు బీజేపీని గెలిపిస్తుందని అన్నారు.ప్రజలు గత ప్రభుత్వాలు చేసిన నాయవంచనను తిప్పికొట్టి బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.తర్వాత గ్రామ కమిటీ అధ్యక్షులుగా జాక్లపల్లి కృష్ణయ్యను ఎకగ్రీవంగా అనుకోవడం జరిగింది.తమ్మాలి యాదయ్య,జె. యాదయ్య పార్టీ లో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు 66 మోసపూరిత హామీలు 2500/- మహిళలకు ఇస్తా అన్న రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస్ పథకాలు నెరవేర్చనందున ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్, మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, చంద్రలింగం,వీరారెడ్డి,కృష్ణయ్య ఎన్నికల కో కన్వీనర్ గాదె మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి పెరమళ్ళ వెంకటేష్,ఓబీసీ మోర్చ అధ్యక్షులు చలివేంద్రం మహేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.







# అకాల వర్షాల కారణంగా నేల ఓరిగిపోయిన శివాలమర్రి చెట్టు అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ మార్నేని

అటవీశాఖ, దేవాదాయశాఖ, పర్యావరణ నిపుణులతో చర్చించి తగిన చర్యలు అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నాగరాజు .. ప్రజా గొంతుక ఐనవోలుఐనవోలు మల్లిఖార్జున దేవాలయ సమీపం లోని దాదాపు 100 ఏండ్ల చరిత్ర కలిగిన శివాలమర్రి చెట్టు గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా నేల ఓరిగిపోవడంతో చెట్టు వేర్లు బయటపడిపోయాయి. ఈ పరిణామాన్ని గమనించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ తో క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఈ శివాలమర్రి చెట్టు దాదాపు శతాబ్ద కాలం చరిత్ర కలిగి ఐనవోలు దేవాలయ పరిసరాలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ చెట్టును రక్షించేందుకు అటవీశాఖ, దేవాదాయశాఖ, పర్యావరణ నిపుణులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం. ప్రజల విశ్వాసాలకు అనుసంధానమైన ఈ వృక్షాన్ని కాపాడటం మనందరి బాధ్యత'' అని అన్నారు అకాల వర్షాలతో ఈ చెట్టు నష్టపోవడం విచారకరం. దీన్ని రక్షించేందుకు అవసరమైన సాంకేతిక చర్యలు, ఆధునిక పద్ధతులు అనుసరిస్తాం. శతాబ్దాల వృక్ష సంపదను కాపాడటం కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం అని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ధర్మకర్తలు మండలగ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నెక్కొండ మండల రైతు కేంద్రంలో బారులు తీరిన రైతులు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ రోజు సుమారు మహిళ రైతులు యువకులు రైతులు వృద్ధులు యూరియా కోసం బారులు తీరిన రైతులు ఐదు నుంచి 600 ల మంది రైతులు క్యూ లైన్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉన్న పరిస్థితి అయినప్పటికీ సగం మందికి రైతులకు యూరియా పూర్తిస్థాయిలో దొరకని పరిస్థితి సగం మంది రైతులకు ఒకటి నుండి రెండు బస్తాలు మినహా మిగతా రైతులకు దొరకని పరిస్థితి సగం మంది రైతులు నిరాశతో వెనుదిరిగారు ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని యూరియా రైతులందరికీ వరి పంటలకు అందించాలని రైతులందరూ ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నారు దయచేసి వేలకు వేలు పెట్టుబడి పెట్టి సకాలంలో యూరియా వేయకపోవడంతో పంట దిగుబడి రాదనీ రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను వారి యొక్క పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే నర్సంపేట డివిజన్ కు సంబంధించి రైతులకు ఇబ్బందులు రాకుండా పంటలకు యూరియా పంపిణీ విషయంలో రైతులకు అందించే విధంగా కృషి చేయాలని రైతులు మహిళా రైతులు యువకులు వృద్ధులు కోరుతున్నారు






# సబ్బు బిళ్ళ మీద మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రం

గజ్వేల్ సెప్టెంబర్ 15 ( ప్రజా గొంతుక ) ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య అని అతని చిత్రాన్ని సబ్బు బిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి సోమవారం నాడు రామకోటి కార్యాలయంలో ఘన నివాళులు అర్పించిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్ విభాగంలో అపారమైన సేవలు అందించి మన దేశ ప్రగతికి ఎంతగానో దోహదపడ్డారని అయన సేవలను కొనియాడారు. 1908లో హైదరాబాద్ లో మూసీ పొంగి 15 వేల మంది మరణిస్తే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించి వరద నివారణకు కృషి చేశాడన్నారు దేశం గర్వించే ఇంజనీర్లలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ముందు వరుసలో ఉన్నారని తెలియజేసారు.



# విద్యార్థులకు కంప్యూటర్ బోధన

ముజాహిద్ పూర్ పాఠశాలలో కంప్యూటర్ స్కిల్ అండ్ డెవలప్మెంట్ స్పెషల్ టీచింగ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): ఎంఎస్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ పరిగితెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ శిక్షణకు ఐటీ పర్పస్ లో స్కిల్ డెవలప్మెంట్ కంప్యూటర్ బోధించడం జరుగుతుంది.విద్యార్థులకు ఉన్నత స్థాయిలో ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలకి కంప్యూటర్ శిక్షణ కొరకు కంప్యూటర్ ల్యాబ్ ని కేటాయించి విద్యార్థులకు బోధించడం జరుగుతుంది.అదేవిధంగా ముజాహిద్పూర్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ స్పెషల్ స్కిల్ డెవలప్మెంట్ మరియు కంప్యూటర్ ఐటి క్లాస్ బోధించడం జరిగింది.ఈ శతాబ్దం శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాల యుగంలోది. దినదినాభివృద్ధి చెందుతున్న సమాచార సాంకేతిక పరిజ్ఞానం మానవాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతోంది.ఈ పరిజ్ఞానంలో భాగమైన కంపూటర్ల విజ్ఞానాన్ని అధ్యయనం చేయడం ఈనాటి మానవునికి అవసరం.ఈ దృష్టితో కూర్చబడిన ఈ పుస్తకం కంప్యూటర్కు సంబంధించిన పలు భావనలకు అక్షరాకృతినిచ్చింది. మైక్రోసాఫ్ట్ పవర్పాయింట్ ప్రజంటేషన్,నెట్వర్కింగ్,ఇంటర్నెట్ పరిచయాలతోబాటు సామాన్య డాక్యుమెంట్లను,వర్ణను ఎలా తయారు చేసుకోవచ్చో,ఇందుకు మైక్రోసాఫ్ట్ ఎలా తోడ్పడుతుందో ఈ పుస్తకం వివరిస్తుంది.అదేవిధంగా ఎంఎస్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ పరిగి నుండి కంప్యూటర్ స్పెషల్ టీచర్ మోహన్ నాయక్ విద్యాక్షేత్రంలోనూ,కంప్యూటర్ టీచర్ నందిని బోధించడం జరిగింది.నిత్యజీవితంలోనూ బహుళ మాధ్యమాలు, కంప్యూటర్లను ఉపయోగించి ఎలా లబ్ధి పొందవచ్చో ఈపుస్తకంలో చర్చించబడింది.కేవలం ఉపాధ్యాయ విద్యార్థులకు, విద్యాక్షేత్రానికే పరిమితం కాకుండా కంప్యూటర్ల రంగంతో పరిచయం పెంచుకోవాలనుకుంటున్న వారందరికీ,సాంకేతిక విజ్ఞాన ప్రపంచంలోని జ్ఞానరాశిని సొంతం చేసుకుందామనుకుంటున్న వారికీ ఈ పుస్తకం కరదీపికగా పనిచేస్తుంది.

మంగళవారం16
సెప్టెంబర్2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మహేశ్వరం మండల కేంద్రంలో... ఎమ్మార్వో కి వినతి పత్రం

ఇచ్చిన హామీని అమలు చేయాలని రేవంత్ సర్కార్ కి విజ్ఞప్తి రైతుబంధు రైతు రుణమాఫీ చేసిన విధంగా.. పింఛన్లు పెంచాలి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి పరిపాలించే నైతిక అర్హత లేదని, పెన్షన్ పెంచి కొత్త పెన్షన్లు మంజూరు చేసేంత వరకు రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ ఉద్యమం కొనసాగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ అన్నారు.మహేశ్వరం మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెన్షన్లు పెంచాలి అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయాన్ని పెన్షన్ దారులతో ముట్టడించడం జరిగింది.ఈ ముట్టడి ఆందోళన మహాధర్నాకు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ .. "2023 ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ 6000/- వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న పెన్షన్లు ఏడు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు మంజూరు కాక, పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే నిస్సహాయులైన పేదవర్గాల గోస నీకు కనబడడం లేదా అని ప్రశ్నించారు.భూస్వాములకు రైతు బంధు, రైతు రుణ మాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత పేదలు, ఏ ఆధారం లేని వారైనా వికలాంగులు వృద్దులు వితంతువుల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని మండిపడ్డారు. 22 నెలల నుంచి పెన్షన్ దారులను దగా చేస్తున్న ఒక్క మాట కూడా మాట్లాడని ప్రతిపక్షాలు, పార్టీలు ఈ రాష్ట్రంలో ఉన్నాయని వీరికి వాళ్ళ వర్గ ప్రయోజనాలు తప్ప పేదల బాధలు పట్టవని విమర్శించారు. పెన్షన్ పెంచేంతవరకు పోరాటం ఆగదని ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధమే కొనసాగుతుందని అన్నారు.ఇప్పటికే మంద కృష్ణ మాదిగ పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా కూడా చలనం లేదని అందుకే ఇక ప్రత్యక్ష పోరాటంలోకి పెన్షన్ దారులు వచ్చారని అన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి చేశామని అలాగే ఈ నెల 20 న అన్ని గ్రామ పంచాయితీల వద్ద వందలాది మందితో మహాధర్నాలు చేస్తామని, తరువాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రహదారులను దిగ్బంధం చేస్తామని, అయినా ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మందితో అక్టోబర్ రెండో వారంలో 30 లక్షల మందితో చలో హైదరాబాద్ పెన్షన్ దారుల మహాగర్జన సభ నిర్వహించి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని పోరాటాల ద్వారానే ప్రభుత్వ మెడలు వంచి పెన్షన్లు సాధించుకుంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లు పెంచాలి. అలాగే నూతన పెన్షన్ మంజూరు చేయాలి లేని యెడల కాంగ్రెస్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ధర్నా అనంతరం పెన్షన్లకు సంబంధించి పను డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ నరేష్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, మండల సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ మాదిగ, జంగయ్య మాదిగ,, బక్కని అశోక్ మాదిగ, రాజు మాదిగ, చంద్రయ్య, పెన్షన్ దారులు బక్కని లావణ్య, బచ్చు మల్లమ్మ, కొండని ఎల్లమ్మ, పెండ్యాల గణేష్, రావుగల్ల చంద్రయ్య, దప్పు వెంకటమ్మ, ఎర్ర యాదమ్మ, బుచ్చమ్మ వృద్దులు వితంతువులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో పేదలకు వరం కేఎల్ఆర్

కాంగ్రెస్ హయాంలో వేలాది కుటుంబాలకు చెక్కులుసీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబుకు కిచ్చెన్న ధన్యవాదాలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేలాది కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో 50 మంది రోగులకు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పేద రోగుల శస్త్ర చికిత్సలు, వైద్యానికి అత్యధికంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల కార్పొరేట్ వైద్యం అందిస్తూనే... అందని వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా కుటుంబాలకు సాంత్వన చేకూర్చుతున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం తోపాటు గూడు లేని ప్రతీ పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నామని కేఎల్ఆర్ గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు కిచ్చెన్నగారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధితోపాటు ఆరు గ్యారెంటీలు, మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.త్వరలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇందిరమ్మ కమిటీలు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు ఇంటి వద్దకే వచ్చి రోగులకు అందజేస్తారని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మహిళా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, యువజన కాంగ్రెస్ నేతలు, రోగుల కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.






# ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిలో పాల్గొన్న నాగారం పెన్షన్ దారులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామం నుండి పెన్షన్ లు పెంచాలి అని ఏమ్మార్పీస్ వీఎచ్పీఎస్, చౌటుప్పల్ ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి. చౌటుప్పల్ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు చీమకండ్ల, శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో డి నాగారం వీఎచ్పీఎస్ అధ్యక్షుడు, గడ్డం,ప్రభాకర్ కుమ్మరి సంగమ్ అధ్యక్షుడు, సిలివేరు గోపాల్, మాజీ వార్డు మెంబెర్ సిలివేరు రమేష్, సిలివేరు యాదయ్య, దోనూరి రాజిరెడ్డి, పనుమాటి లక్ష్మారెడ్డి, సాయిరెడ్డి రాంరెడ్డి, కొత్త బాలరాజ్ గౌడ్, కొండా యాదమ్మ పెద్దులు గౌడ్,కనుగుల జంగేయ్య మంగలి, సెట్టగల సత్తమ్మ సతయ్య, (సకాలి) బొమ్మ కిష్టయ్య, బొమ్మ పెద్ద నర్సింహా,బొమ్మ లక్ష్మీయ్య, బొమ్మ సాయిలు, బొమ్మ లక్ష్మమ్మ నర్సింహా, వడ్డేపల్లి రాములు వడ్డేపల్లి సుక్కమ్మ, కుంటి విజయ తదితరులు చోటుప్పల్ ఎమ్మార్వో కు వికలాంగుల వితంతుల పెంఛన్లు పెంచాలి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# పాత గొడవల నేపథ్యంలో హత్య, ఇద్దరికి జీవిత ఖైదు

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ వెల్గటూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎండపల్లి గ్రామానికి చెందిన అంకం మల్లేశం ,రాజేశం లు మామ అల్లుడు అదే గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ కు మధ్య పాత గొడవలు ఉండేవి. రాజేశం మరియు అతని అత్తమ్మ అయిన సరస్వతిని లక్ష్మీనారాయణ కొట్టగా లక్ష్మీనారాయణ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క కేసును మనసులో పెట్టుకొని అంక మల్లేశం వల్లే ఈ యొక్క కేసు నా పై నమోదు కావడం జరిగిందని తరచూ రాజేశం ను మరియు అతని మామ అయన మల్లేశం తిట్టసాగారు. తేదీ:20-09-2016 రోజున సాయంత్రం 6 గంటల సమయంలో మల్లేశం ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో లక్ష్మీనారాయణ అతని భార్య విజయ కారపొడి తీసుకొచ్చి మల్లేశం కళ్ళలో చల్లగా నారాయణ గొడ్డలితో మల్లేశం తలపై కొట్టగా మల్లేశం కు తీవ్ర గాయాల కావడం జరిగింది. ఈ యొక్క గొడవను ఆపడానికి వెళ్లిన రాజేశం పైన కూడా నారాయణ దాడి చేయడం జరిగింది. తీవ్ర గాయాలైన మల్లేష%శీ% ను ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో చనిపోవడం జరిగింది.మృతుడి కూతురు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై వెంకటేశ్వర రావు నిందితుని పై కేసు నమోదు చేయగా ఇన్స్పెక్టర్ ఎడ్ల మహేష్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జీ షీట్ దాఖలు చేసి నిందితులైన నారాయణ, విజయ లను కోర్టు లో హాజరుపరచగా సాక్షులను విచారించిన 1వ ఆడ్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ నారాయణ నిందితులకు జీవిత ఖైదు తో పాటు ఒక్కొక్కరికి 7000/- రూపాయలు జరిమానా విధిస్తూ ఈరోజు తీర్పును వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లేశం అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్.ఐ వెంకటేశ్వర రావు,సి యం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ మరియు సి యం ఎస్ కానిస్టేబుల్ రాజు, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.



# ప్రజాగొంతుక కథనానికి స్పందన..

బుంగ ను పూడ్చించిన అధికారులు ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 15// హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చాక్ చేరువు కట్టకు బుంగ పడడంతో ప్రజాగొంతుక దిన పత్రిక లో ప్రచురించిన కథనానికి స్పందిస్తూ ఇరిగేషన్ అధికారి చక్రవర్తి చాక్ చెరువు ను సోమవారం సందర్శించి బుంగను పూడ్చించారు.దింతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారి చక్రవర్తి మాట్లాడుతూ ఇకముందు కూడా చెరువుకు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఆయన వెంట కాసాల గ్రామానికి చెందిన రాం రెడ్డి,గోపాల్ రెడ్డి ఉన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం16 సెప్టెంబర్2025

# నడిగడ్డ తాండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 15 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తాండాలో నెలకొన్న పలు సమస్యలపై స్వామి నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమవరం రంగారెడ్డి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన సమావేశం లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, కస్టోడియన్ ఎనిమి ప్రాపర్టీ డిప్యూటీ సెక్రటరీ ముంబాయి, సెక్రెటరీ అశోక్ కుమార్, సిఆర్ పి ఎఫ్ సెకండ్ కమాండెంట్ అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ.శ్రీ రవీంద్ర నాయక్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ వెంకారెడ్డి, డీసీ శశిరేఖ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్బంగా నడిగడ్డ తాండాలో పర్యటించి స్థానికులను అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగడ్డ తాండా, సుభాష్ చంద్ర బోస్ నగర్, ఓంకార్ నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యలు త్వరలోనే పరిష్కరానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నడిగడ్డ తండా, సుభాష్ చంద్రబోస్ నగర్, ఓ కార్ నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, రోడ్లు డ్రైనేజి, మంచి నీటి సరఫరా, బస్తి దవాఖాన, విధి దీపాలు మొదలు మౌలిక వసతులు కల్పించామని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడలేదని, అన్ని విధాలుగా అండగా ఉన్నాం అని ఎమ్మెల్యే తెలియచేసారు. గతంలో సమస్య పరిష్కారానికి సీఆర్పీఎఫ్ పలు మార్లు కలిశామని, నడిగడ్డ తండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దు అని తెలియజేశామన్నారు.వారం రోజులలో సమగ్ర నివేదిక అందిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అని, సమస్యల పరిష్కారంతో పాటు రక్షణ కల్పిస్తామని, తండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటామని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తండా అభివృద్ధి బాధ్యత నాది అని తెలిపారు. తాండ ప్రజలకు సీఆర్పీఎఫ్ సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు కలగజేయారాదని అన్నారు. ప్రజలను కాపాడుకుంటూనే స్థలాన్ని కాపాడాలని అన్నారు. సీఆర్పీఎఫ్ సిబ్బంది తాండ ఇండ్ల ముందుకు, ఇండ్ల లోకి వెళ్లి ఇబ్బందులు కలిగించారాదని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, ఎలక్ట్రికల్, పారిశుధ్య విభాగం ప్రజలు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 3కే నమో యువరన్ పోస్టర్ ఆవిషరించిన రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 15 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు కుండే గణేష్ సోమవారం మజీద్ బండలోని రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్ యాదవ్ లను బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా 3కే నమో యువరన్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని, బీజేవైఎం పటిష్టత కోసం కృషిచేసి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కాషాయం జెండా ఎగరవేసే విధంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాధాకృష్ణ, ఎల్లేష్, దుర్గాప్రసాద్, కృష్ణంరాజు, అనిల్ గౌడ్, స్రవంతి, లక్ష్మణ్, డాక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# యాత్ర దానం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 15 (ప్రజాగొంతుక) : టిజిఎస్ఆర్టిసీ సామజిక బాధ్యతలో భాగంగా వినూత్న సేవ కార్యక్రమం 'యాత్ర దానం' పోస్టర్ ను మియాపూర్-1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, అసిస్టెంట్ మేనేజర్ అశ్విని దేవి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తుల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభదినాలు వంటి ఆనందకర సందర్భములలో ఆనాధలు, నిరాశ్రయులు, వృద్దులు, దివ్యా%శీ%గులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు, విహార యాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే తెలియచేసారు.ఈ మహోన్నత సేవ లో భాగస్వామ్యులు అవదలిచినవారు వారి యొక్క సంతోషకరమైన రోజులో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల చిరునవ్వుల్లో ఆనందాన్ని పొందవచ్చని, తాము కోరుకునే శుభదినాన టిఎస్ఆర్టిసి కి విరాళం అందజేసి ఆ విరాళం ఆధారంగా ఏసీ,సూపర్ లగ్జరీ బస్సు ద్వారా విహారయాత్రలు ఏర్పాటు చేయించుకోవచ్చని తెలిపారు. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుందని యాత్రదానం కార్యక్రమం నిర్వహణ కోసం ప్రత్యేక నిధి సంస్థ ఏర్పాటు చేసిందన్నారు. వ్యక్తులతోపాటు ప్రజాప్రతినిధులు కార్పొరేట్ సంస్థలు ఎన్ఆర్ఐ, అసోసియేషన్లు ఎన్జీవోలు స్పాన్సర్ చేసి ఆనాధలు, నిరాశ్రయులు వృద్దులు, దివ్యంగులు, విద్యార్థులు, ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్ళచ్చని తెలిపారు. ఈ యాత్ర దినమును వ్యక్తులు కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు, కూడా వినియోగించుకోవచ్చని యాత్రదాన కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక సంస్థలను కవర్ చేస్తూ ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించిందని అన్నారు.దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఏసి, సూపర్ లీగ్జరి, బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుందని, టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. డిపో మనగర్లను మియాపూర్ డిపో 1 ,2 అధికారులను సంప్రదించి యాత్రదానం కింద బస్సులను బుక్ చేసుకోవచ్చని అదేవిధంగా హెల్ప్లైన్ నంబర్లు : 9959226153 , 7659029882 మరియు టోల్ ఫ్రీ నెంబర్ : 040-69440000, 040-23450033 లకు కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లైతే, సంబంధిత అధికారులు తిరిగి సంప్రదించి పూర్తి వివరాలను తెలియజేస్తారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆనాధలు ,నిరాశ్రయులు, దివ్యంగులు, నిరుపేద విద్యార్థులకు జీవితంలో మరపురాని అనుభూతిని కలిగించవచ్చని గాంధీ తెలిపారు.

# వ్యవసాయ కమిటీ ప్రభుత్వం రద్దు చేసింది



ప్రజా గొంతుక పర్వతగిరి వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పాలకవర్గాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. జిల్లా డీసీవో కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్గా పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డిని సొసైటీకి పర్సన్ ఇంచార్జిగా నియమించి నట్లు డిసిఒ నీరజ ఆర్డర్లో తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంఘాల పాలకవర్గం ఆగస్టు 14తో పదవి కాలం పూర్తవడంతో ప్రభుత్వం మరో ఆరు నెలలు పాటు పదవికాలం పొడిగించింది. ఈ నేపథ్యంలో సొసైటీలో అవినీతి జరిగిందని గతంలో ఆడిటర్లు నివేదికలు ఇవ్వడం తో సొసైటీ పాలకవర్గాన్ని రద్దు చేసినట్లు ప్రకటించారు.

# గుంతల మయమైన రోడ్డు ...పట్టించుకోని అధికారులు



ప్రజాగొంతుక న్యూస్/రఘునాథపల్లి రూరల్:మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ నుండి నిడిగొండ వరకు ఉన్న రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల మయంగా మారిందని దాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని,ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్ అన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆ రోడ్డుకు ఆరు కోట్ల నిధులు కేటాయించినా,శంకుస్థాపనకే పరిమితమైందని,రోడ్డు పనులు ఇంతవరకు ప్రారంభం కాలేదని అన్నారు.ప్రతిరోజు మాదారం నుండి 20 మందికి పైగా విద్యార్థులు ఖిలాషాపూర్ పాఠశాలకు ఇదే దారిలో వెళ్తుంటారు.స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి,అధికారులు చొరవ తీసుకుని ఇప్పటికైనా రోడ్డు పనులు ప్రారంభించేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు,బీజేపీ నాయకులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మాదారం బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు బాల్నే బిక్షపతి,కోట సమ్మయ్య,వల్లల శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు



# మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి.. ప్రజా దర్బార్ లో ఫిర్యాదు

సమయం పాటించని ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి స్కా వెంజర్స్ నిధుల స్కాంపై అధికారులు చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రవీణ్ డిమాండ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రవీణ్ మాట్లాడుతూ...భారత విద్యార్థి ఫెడరేషన్( ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం మోడల్ స్కూల్ లో జరుగుతున్న అన్యాయంపై ప్రజా దర్బార్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత కి మరియు అడిషనల్ డీఈవో పూర్ణచంద్ర కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది పాఠశాల ప్రిన్సిపల్ ఇష్టానుసారంగా పాఠశాలకి వస్తున్నారు కనీసం సమయం పాటించకుండా వెళ్ళిపోతున్నారు. పాఠశాలకు పెద్దదిక్కుగా ఉన్న ప్రిన్సిపల్ సమయం పాటించకుండా ఉంటే తోటి ఉపాధ్యాయులు ఏ విధంగా ఉంటారని ప్రశ్నించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య లో నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద స్కావెంజర్ల జీతాల కోసం వచ్చే నిధుల్లో అవకతవకలు జరిగి నట్లు కనిపిస్తుందని చెప్పారు. ఈ పాఠశాలలో 825 మంది విద్యార్థు లున్నారు. వీరి సంఖ్యకు అనుగణంగా 2024 ఆగస్టు నుంచి నెలకు రూ.20 వేల చొప్పున స్కావెంజర్ల జీతాల కోసం ప్రభుత్వం నుంచి విడుదలవుతున్నాయి. ఇద్దరు స్కావెంజర్లను నియమించి వారికి రూ.10 వేల చొప్పున ఇవ్వాల్సి ఉండగా రూ.7 వేల చొప్పున ఇస్తూ రూ.6 వేలు పక్కదారి పట్టిస్తున్నారని చెప్పారు మిడ్ డే మీల్స్ లో కూడా అవకతవకలవుతున్నాయని వారికి వివరించారు వెంటనే ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎరుపుల తరంగ్, జిల్లా కమిటీ సభ్యులు సిద్దు, తరుణ్,రాహుల్, కిరణ్, భారత్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా వైష్ణవ కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: వైష్ణవ కృష్ణాష్టమి సందర్భంగా పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఆలయ అర్చకులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ స్వామివారికి విశేష తిరుమంజనం జరిపి ప్రత్యేక అలంకారాన్ని చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి 6 గంటలకు భద్రాచల రాములవారికి ఉపయోగించు స్వర్ణమయ ఊయలలో శ్రీకృష్ణ మహాప్రభవుల వారికి ఉయ్యాల సేవను లాలలు జోలలు తో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించుట జరిగినది. ఇట్టి సేవను శ్రీయుత కార్యనిర్వహణాధికారి వారి ఆదేశానుసారం ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడం జరిగినది ఇట్టి సేవలో భద్రాచల ఉప ప్రధానార్చుకులు శ్రీమాన్ కోటి రామస్వరూప రాగవాచార్యులు పాల్గొనగా ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది ఇట్టి పూజా కార్యక్రమంలో కోటి విష్ణువర్ధనాచార్యులు భార్గవాచార్యులు నరసింహచార్యులు వెంకట ఆచార్యులు మరియు భద్రాచల దేవస్థానం ఆస్థాన నాదస్వర సిబ్బంది అలాగే పర్ణశాల ఆలయ సిబ్బంది పాల్గొన్నారు భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొనగా స్వామివారికి ప్రత్యేక ప్రసాదాన్ని నివేదించి విచ్చేసిన భక్తులందరికీ వితరణ చేశారు.



# భరోసా ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/ కరీంనగర్/రిపోర్టర్ నూక రాందాసు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకొని ఇంజనీర్స్ డే సందర్భంగా సోమవారం కరీంనగర్ స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఏసీ ఫంక్షన్ హాల్లో ఇంజనీరింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎస్ ఈ తాటిపల్లి శ్రీనివాస్ గుప్తా ను భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు సంకష్ట కన్వీనర్ రాచమల్ల భద్రయ్య ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి సామ లక్ష్మణ్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి సుద్దాల వెంకటేష్ కాంట్రాక్టర్లు చింతల ఎల్లారెడ్డి పూసాల నారాయణస్వామి భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు తాటి పెల్లి సతీష్ బాబు కేశెట్టి లక్ష్మణ్ కుమార్ తొర్తి శంకర్ పాత శ్రీనివాస్ పూసల మధుకర్ మనోజ్ మలహలరావు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలను నియంత్రించాలి






పివైఎల్ పీడిఎస్యు పిఓడబ్ల్యు సంఘాల డిమాండ్ ప్రజా గొంతుక సెప్టెంబర్ 15 కొత్తగూడెం డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల విక్రయాలపై ప్రభుత్వ అధికారులు నిఘా ఉంచి,ఉత్పత్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ నివారించాలి డ్రగ్ స్ నిర్మూలన కై యువతకు అవగాహన సదస్సులు కల్పించాలని,తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్,ప్రగతిశీల మహిళా సంఘం ప్రగతిశీల విద్యార్థి సంఘం పిడిఎస్యు కమిటీల సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిరాశన కార్యక్రమం నిర్వహించి సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కంపాటి పృథ్వి,ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ,ప్రగతిశీల మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు వై సావిత్రి మాట్లాడుతూ.డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలు నియంత్రించాలని,మత్తు పదార్థాలు విక్రయాలపై నిఘ ఉంచాలని. డ్రగ్స్ మత్తు పదార్థాలు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని. డ్రగ్స్,గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయి.పట్టణ ప్రాంతలోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల చేరువ వరకు వెళ్లాయంటే యువత,విద్యార్థిలు పెద్ద ఎత్తున మత్తు పదార్థాలకు బలవుతున్నారని అర్థం చేసుకోవచ్చు అని మాట్లాడారు.వీటి నియంత్రణకై ప్రభుత్వాలు బాధ్యతగా పనిచేయడం లేదనేది వాస్తవం అని.పట్టణ శివారులోని చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువగల డ్రగ్స్ తయారీ కేంద్రం బయటపడడం విస్మయానికి గురిచేసింది.ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి సాక్ష్యం.ఇంటలిజెన్స్ పోలీసులు అబ్కరీ శాఖ,ఉన్నత అధికారుల కళ్లుగప్పి వేల్లకోట్ల డ్రగ్స్ వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తున్న కనీస వాళ్ళపై ఏమాత్రం విచారణ చేయకుండా వదిలేశారు.అంటే డ్రగ్స్ మాఫియాకి లేదా పాలకవర్గాలకు ఉన్నత అధికారులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా ?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.యువత భవిష్యత్తుని కాపాల్సిన పాలకవర్గాలు, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా బీరు బ్రాందీ వైన్ షాపులకు పర్మిషన్ ఇస్తూ వ్యాపారులకు మేలు చేసి యువతకు నష్టం చేసే ప్రకియను ప్రభుత్వం చేస్తున్నది.దిన్ని ప్రగతిశీలయువజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.అందుకని రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాల నిర్మూలనకై యువత ,విద్యార్థులు అవగాహన కల్పించాలి.వాటి సరఫరా చేస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.వాటి నియంత్రణకై ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు.యువత భవిష్యత్తుని పాడుచేస్తున్న డ్రగ్స్ గంజాయి నిర్మూలన చెయ్యాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు సరోజిని కల్లూరి పద్మ ప్రగతిశీల యువజన సంఘ నాయకులు బడిసా లక్ష్మణ్ రావు కుంజా రమేష్,మాడకం లాలయ్య పిడిఎస్యు నాయకులు మునిగాళ్ళ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీహెచ్ఈఎల్ మాజీ అధ్యక్షులు ఎల్లయ్య కు ఘనంగా

# నివాళులు అర్పించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 15 (ప్రజాగొంతుక) : బీహెచ్ఈఎల్ మాజీ అధ్యక్షులు బిహెచ్ఎల్ కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి, ఎంతోమందికి జీవనోపాధి కల్పించి రాజకీయాలలో తనదంటూ ఒక ముద్ర వేసుకున్న జి.ఎల్లయ్య దశదినకర్మలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొని ఎల్లయ్య చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చేక్కులను అందజేసినఎమ్మెల్యేగాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 15 (ప్రజాగొంతుక) : ప్రజల క్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కి చెందిన శ్రీ సాయి కార్తీక్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,48,000/ ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా సోమవారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో అరెకపూడి గాంధీ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.

# బాలాపూర్ మండల కేంద్రంలో.. ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట వికలాంగుల ధర్నా




(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బాలాపూర్ మండల్ కార్యాలయం ముందు పెన్షన్ పెంచాలని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మహా ధర్నాను విజయవంతం చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి బోర్ర రవి మాదిగ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల్ కన్వీనర్ వంక ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డీకే నరసింహ మస్కూరు సుధాకర్ అన్న జనార్ధన్పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధమే - అధికార పార్టీ పెంచదు ప్రతిపక్షం అడగదు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి నేటికీ 22 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకపోవడం ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలకు కొద్ది పెండింగ్లో ఉన్న పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలాపూర్ తాసిల్దార్ కి డిటి కి వేరువేరున వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి పెన్షన్దారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్లు పెంచకపోతే పెన్షన్ దారుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి పెన్షన్లు పెంచాడని గుర్తు చేశారు. ప్రతి నెల ఒకటో తారీకునే పెన్షన్లు ఇస్తున్నాడని చంద్రబాబు నాయుడుని అభినందించారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు ని చూసి నేర్చుకోవాలని గుర్తు చేశారు. ఇప్పటికైనా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల బాలాపూర్ దివ్యాంగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల కామాచి మహేష్ ఉపాధ్యక్షులు అల్లం రామకృష్ణ లీగల్ అడ్వైజర్ ప్రేమ్ కుమార్ విజయకుమార్ లింగస్వామి చాగంటి పుల్లయ్య కొండమీద శ్రీనివాస్ రవి చంద్రశేఖర్ నవీన్ నరసింహ అంజి కుమార్ కల్పనా శీను దుర్గ జంగమ్మ మూర్తి ప్రవీణ్ సురేష్ కల్పన చంద్రకళ విజయ్ కుమార్ సురేందర్ శేఖర్ సంతోష్ శేఖర్ భాస్కరాచారి విజయ్ కుమార్ ప్రభాకర్ శేఖర్ సత్యనారాయణ గజేందర్ బాలమణి సురేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చండి మాజీ మంత్రి సబితాఇంద్రరెడ్డి



అంగన్వాడి టీచర్ల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతాను (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు తమ సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మెమొరాండం సమర్పించారు.అంగన్వాడీలను నిర్వీర్యం చేసే విధంగా ప్రీ ప్రైమరీ స్కూల్లను ఏర్పాటు చేయడం తగదని, వాటిని అంగన్వాడీ టీచర్లకే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రేవంత్ రెడ్డి సర్కార్ 18 వేతనం అమలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ %-%“అంగన్వాడీ టీచర్ల సమస్యలు న్యాయమైనవే. తరఫున రాబోయే అసెంబ్లీలో గళం విప్పుతాను. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మీ పక్షాన పోరాటం కొనసాగిస్తాను” అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు



# పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలి...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి ఈకార్యక్రమం వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు కామెడీ సిద్దారెడ్డి అధ్యక్షతన సమన్వయ పరుస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల ఇంచార్జ్ పగల కుమారస్వామి హాజరై పెన్షన్దారుల పెన్షన్ పెంపు కోసం రెండు వేల పెన్షన్ 4000 4000 పెన్షన్ 6000 నరాల బలహీనత కలిగిన వారికి 15000 పెన్షన్ పెంచి ఇస్తానని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి 22 నెలలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు పెంచిన దాఖలాలు లేవు సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్ దారుల పెన్షన్ పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ పక్షాన విన్నపించడం జరుగుతోంది పెంచని పక్షంలో ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేయడం జరుగుతుంది . ఈ కార్యక్రమానికి ఎమ్ఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నల్ల అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు బంగారం చిరంజీవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చెల్లాపురం శ్రీకాంత్ మాదిగ, బచ్చన్నపేట విహెచ్పిఎస్ నాయకుడు కనకయ్య, కంటెం విహెచ్పిఎస్ ఒగ్గు సిద్ధిరాములు, వెంకటేష్ ,యాదగిరి, షాబుద్దీన్ ,ఏనుగుల నాగరాజు, మహేష్, సతీష్ ,మహేష్, పాకాల రమేష్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ఆన్లైన్ సేవలను సిఎస్సి కి కేటాయించాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ఆన్లైన్ సేవలను మా యొక్క (కామన్ సర్వీస్ సెంటర్ )సిఎస్సి కి కేటాయించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపెల్లి వెంకటేశ్వర్లు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి మా యొక్క సిఎస్సి సెంటర్లో గత తొమ్మిది పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి సంక్షేమ పథకాలు మరియు కొన్ని రాష్ట్ర సర్వేలకు సంబంధించిన సేవలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి సంబంధించినటువంటి నూతన సంక్షేమ పథకాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ మా యొక్క సెంటర్లలో ఆన్లైన్ సర్వీసులు అందిస్తున్నామని, మా సెంటర్ ద్వారా మాకు స్వయం ఉపాధి చేసుకుంటూ,తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికిసంబంధించినటువంటి సంక్షేమ పథకాలు ఆన్లైన్లో మా సిఎస్సి సెంటర్లకు కేటాయించినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో ఉన్న 13000 సిఎస్సి లు ఉన్నాయి. కాబట్టి అధిక మొత్తంలో ప్రజలు గ్రామీణ స్థాయి వరకు చేరుకునే అవకాశం ఉంటుంది అలాగే అలాగే ఆన్లైన్లో చేసుకునే సమయంలో వారికి సమయం వృధా కాకుండా ఒక గ్రామం నుంచి మండలానికి వెళ్లకుండా ఆర్థిక భారం కూడా తగ్గుతుంది ప్రజలకు అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ఆశయం కూడా నెరవేరుతుందని అట్టి సంక్షేమ పథకాలను వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అట్టి ఆన్లైన్ సర్వీసులను మా యొక్క సిఎస్సి సెంటర్ కు కేటాయించాలని ఈ కార్యక్రమం ద్వారా వినతిపత్రాన్ని సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిలయన్స్ డే రోజు అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టిసివిడిఎస్ఎస్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలుకొన్నే రామకృష్ణ, వగలబోయిన కృష్ణ, జిల్లా విఎల్ ఈ ఎస్ అనుపమహేందర్, తీగల అశోక్, భాష పాక విష్ణు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉపాధ్యయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి





ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 15)సోమవారం రోజున మెదక్ జిల్లా కలెక్టర్ కు తపస్ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ఉద్యోగంలో ప్రవేశించిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తపస్ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ల ద్వారా ప్రధానమంత్రికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది అని, ఉపాధ్యాయుల కు టెట్ పరీక్ష నుండి ఉపశమనం కలిగేలా అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు పై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మేలు చేయాలని రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని జిల్లా కలెక్టర్ ల ద్వారా ఏ.బి. ఆర్. ఎస్. ఎం, అనుబంధ సంఘాలు తెలంగాణ నుండి తపస్ ప్రధానమంత్రి కి మెమోరాండం ఇచ్చాము అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు సుమతి, రేఖా,సిద్దు,రాజేశ్వర్, నర్సింలు,శ్రీధర్ రెడ్డి, పోచయ్య, సుధాకర్, ప్రభాకర్, ఆంజనేయులు, ప్రసాద్ రెడ్డి, తులసి రామ్, మల్లేశం, నరేందర్ రెడ్డి, కృష్ణ, లక్ష్మీనారాయణ, నరేందర్, సంతోష్, సతీష్, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి, కిషన్, శ్రీహరి, రమేష్, మకాం రాజు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం16 సెప్టెంబర్2025

# ప్రశంసా పత్రాలు బహుమతుల అందజేత..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో రామచంద్రపురం, బచ్చన్నపేట లో **21,23-08-25** న నిర్వహించబడిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ స్కూల్, వాణి స్కూల్, తుమ్మబలా హైస్కూల్, రామచంద్రపురం స్కూల్, విద్యార్థులు **300** మంది పాల్గొన్నారు శ్రీ కృష్ణ వేశధారన, రాధా వేశధారణ, భారత నాట్యం, భక్తి పాటలకు డ్యాన్స్ లు చేయడం జరిగింది వారందరికీవారి స్కూల్ లకు వెళ్లి ప్రశంసా పత్రాలను మరియు ఎగ్జామ్ ప్యాడ్స్, ప్రత్యేక జ్ఞాపికలను అందిస్తూ ఉపాధ్యాయులకు పిల్లలకు శాలువాలతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు పిల్లలలకు గ్రామస్తులకు జనగామ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్ఠి, భువనగిరి, కమిటీల అధ్యక్షులు దేవేందర్, లింగస్వామి, సూరజ్, మదర్, మణెమ్మ,అమృత శ్రీ పండు లావణ్య, మల్లేష్, సిద్దేశ్వర్, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,జోగిరెడ్డి,ఉపాధ్యాయులు,స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.










# వికలాంగుల పించను రూ 6000 పెంచాలి.



ప్రజా గొంతుక/నర్మెట మండలంనర్మెట్ట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మరియు విహెచ్పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్లు పెంచాలని ధర్నా చేయడం జరిగింది.... ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి రూ 6000/- పెంచుతామని, అలాగే వృద్దులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 2000/- నుండి రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చారు.ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు.కానీ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు.ఇది ఘోరమైన మోసం.ప్రస్తుత పెన్షన్ ఏ విధంగానూ సరిపోవడం లేదు.దీని వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి.ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజుల పాటు పౌష్టికాహారం తీసుకునే పరిస్థితి కూడా లేదు. కుటుంబ సభ్యుల చేతనే ఎన్నో అవమానాలు ,అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు వృద్దులు వితంతువులు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాం.కనీసం సరియైన తిండి తినడానికి కూడా సరిపోని పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదని గుర్తు చేస్తున్నాం.ఇప్పటికే చేయూత పెన్షన్లు పెంచాలని " పద్మశ్రీ " మంద కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో చేయూత పెన్షన్ దారులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ అడ్లురు లక్ష్మన్ కుమార్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు.కనుక ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పందించి వికలాంగుల పెన్షన్ రూ 6000/- అలాగే వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచాలని అలాగే అర్హులైన వారికి నూతన పెన్షన్ మంజూరు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఇట్టి కార్యక్రమంలో విహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు పండ్ల కృష్ణవంశీ. మా జన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకులు చుంచు రాజు మాదిగ కంతి చరణ్ కుమార్. వికలాంగులు కాసు కనకయ్య. కొయ్యడ రాజు. ధరావత్ గణేష్. శివరాత్రి రవి. బొట్టు కేతమ్మ. కొంపెల్లి ఈరవ్వ. కొంపెల్లి ప్రవళిక. కళ్యాణం రాజు. ఎమ్మార్పీఎస్ నాయకులు గజ్జలి రాజు. సిరిగిరి నరసయ్య. తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# యం.ఆర్.ఓ, కార్యాలయం ముట్టడి.







ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 15) సోమవారం రోజున మెదక్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మరియు వి.హెచ్. పి. ఎస్, జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు. మెదక్ మండల అధ్యక్షురాలు ముత్త గారి స్వరూప విహెచ్ పేస్ మహిళా నాయకురాలు, ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు అస్తరుగల్లా బాలరాజ్ మాదిగ, మాట్లాడుతూ వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలకు చేనేత ఆసరా పింఛన్లు అణగారి వర్గాలకు ప్రజలకు మంజూరు చేయాలని అన్నారు.నిరుపేద అనాథ ప్రజల కొరకు పింఛన్లు ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం అనే ఆలోచన పరంగా రాష్ట్రంలో ఉండే ఏ ప్రతిపక్షం మా పక్షాన మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏదిఏమైనా ఐకమత్యంతో గడిచిపోయిన రెండేళ్ల పింఛన్లను సాధించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సాది గారి భూమయ్య, సిద్ధి రాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లయ్య, ప్రభాకర్,నాగయ్య, మండల అధ్యక్షులు పాశం రమేష్, అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి పిలుపులో భాగంగా మెదక్ యం.ఆరై.ఓ, కార్యాలయం వరకు వికలాంగులు మరియు చేయుత పెన్షన్ దారుల తో ర్యాలీ నిర్వహించి యం.ఆర్.ఓ, కార్యాలయం వరకు చేరుకొని వీ.హెచ్.పి.యస్, ఎమ్మార్పీఎస్ మరియు చేయూత పెన్షన్ దారుల విహెచ్ పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాటం ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు 6000 రూపాయలను పెంచాలని అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత,గీత,బీడీ, కార్మికుల పెన్షన్లు 4000 రూపాయలు కండరాల క్షీణత కలిగిన వారికి 15000 రూపాయలు అమలు చేయాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ లు మంజూరి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.వికలాంగులకు రాజకీయంలో భాగస్వామ్యం కల్పించాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తక్షణమే తీసుకువెళ్లాలని కోరడం జరిగింది.ధర్నా నిర్వహించిన అనంతరం లక్ష్మణ్ కుమార్ మెదక్ తహసిల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలోవీ.హెచ్.పి.యస్ నాయకులు మెదక్ టౌన్ మండల అశోక్, స్వామి, ,లక్ష్మీ, పోచమ్మ, బాలమణి నరసమ్మ భాగ్య దుర్గమ్మ,మహేశ్వరి, సుగుణ, సంతోష్, యాదమ్మ,శోభ, సావిత్రి, సూరమ్మ, మరియు వికలాంగులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.